విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
30-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 261

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# తడిసిన ధాన్యం సహా ప్రతి గింజనూ కొంటాం

వరి ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై మంత్రి మీడియా సమావేశం

ప్రతిపక్షాలు కావాలనే విమర్శలు చేస్తున్నాయని మండిపాటు

75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా

ఇప్పటికే 62 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించినట్లు వెల్లడి

ఇప్పటికే రూ.13,050 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ధాన్యం కొనుగోళ్ల అంశంపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయ విమర్శలు చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ ఏడాది తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు కోసం చేస్తున్నంత ఖర్చు భారతదేశ చరిత్రలో ఏనాడూ ఏ ప్రభుత్వమూ చేయలేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే అంగీకరించిందని గుర్తు చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా వరి కొనుగోళ్లు జరపడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని మంత్రి వెల్లడించారు. రైతులను ఆదుకుంటామంటూ బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో నాటకీయ నిరసనలు చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు



## మాజీమంత్రి గాదె వెంకట్‌రెడ్డి కన్నుమూత

హైదరాబాద్,మే29: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు గాదె వెంకటరెడ్డి కన్నుమూశారు. గతకొద్ది రోజులుగా వయోభారం, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న ఆయన శుక్రవారం హైదరాబాద్‌లోని నివాసంలో తుదిశ్వాస విడిచారు. వెంకటరెడ్డి మృతిని ఆయన కుటుంబ సభ్యులు ధృవీకరించారు. వెంకటరెడ్డి మరణంపై పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1940 జూలై 10న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఇంకొల్లు మండలం పావులూరు

2లో



## కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు...

రాహుల్ గాంధీతో షర్మిల భేటీ

భేటీలో షర్మిల భర్త అనిల్ కుమార్, కేసీ వేణుగోపాల్

కర్ణాటక నుంచి రాజ్యసభ సీటు కోరుతున్నట్లు కథనాలు

వైఎస్ఆర్టీపీని విలీనం చేసిన సమయంలో రాజ్యసభ హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం

2లో



## సెక్స్ వర్కర్లపై దాడులు సరికాదు

వారు కూడా మనుషులే అని గుర్తించాలి

లైంగిక వృత్తిలో ఉన్నవారికి ఆధార్ కార్డులు ఇవ్వాలి

సుప్రీం కోర్టు స్పష్టీకరణ

## క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో కలిసి పనిచేస్తా

ఎస్ఐఆర్‌పై ఓ అసెంబ్లీ నియోజకవర్గాన్ని కేటాయించండి: సీఎం రేవంత్‌రెడ్డి

టీపీసీసీ పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి

పార్టీ కోసం మంత్రులు, ఎంపీలు అంతా పని చేయాల్సిందే...

వచ్చే ఎన్నికల్లో కోటికిపైగా ఓట్లు వస్తేనే 100 సీట్లు వస్తాయి..

'సర్'లో ఒక్క ఓటూ పోకుండా చూడాలి

కొందరు ఎమ్మెల్యేలు జమీందార్లుగా మారారంటూ ఫైర్...



హైదరాబాద్: 'పార్టీ కోసం అందరూ పనిచేయాల్సిందే. కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులతో సహా. నాకు కూడా మినహాయింపు ఇవ్వొద్దు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)పై అసెంబ్లీ నియోజకవర్గాల

2లో

## పవన్ ఒక ప్యాకేజ్ స్టార్..

జగన్ ఎక్కువ ఇస్తే అటు వెళతారు: కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

పవన్ కల్యాణ్‌పై జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫైర్

పవన్‌ను ప్యాకేజ్ స్టార్‌గా అభివర్ణించిన ఎమ్మెల్యే

ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను విమర్శించే స్థాయి పవన్‌కు లేదని వ్యాఖ్య

తెలంగాణ జోలికొస్తే 'గో బ్యాక్ ఆంధ్ర' ఉద్యమం తప్పదని హెచ్చరిక

హైదరాబాద్‌లో ఆస్తులు పెట్టుకుని అమరావతి కట్టడంపై ప్రశ్న



ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్‌ను ఒక 'ప్యాకేజ్ స్టార్' అని అభివర్ణిస్తూ, భవిష్యత్తులో వైఎస్ జగన్ ఎక్కువ ప్యాకేజీ ఇస్తే ఆయనకు మద్దతు ఇవ్వడానికి కూడా వెనుకాడరని ఎద్దేవా చేశారు.

# ఏపీలో రూ.22 వేల కోట్లతో భారీ విద్యుత్ కారిడార్..

రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు ప్రతిపాదనలు

18 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా ప్రణాళిక

ప్రభుత్వ భవనాలు, పాఠశాలల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు వేగవంతం చేయాలని ఆదేశం

పీఎం సూర్యఘర్ పథకంలో ఏపీని అగ్రస్థానంలో నిలపాలని సీఎం సూచన

రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో కలిసి పనిచేయాలని నిర్ణయం



ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహించడంతో పాటు, దానిని సమర్థంగా గ్రిడ్‌కు అనుసంధానించేందుకు భారీ ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా, సుమారు రూ.22 వేల కోట్ల వ్యయంతో 'గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3' నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ శాఖ పనితీరుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్, విద్యుత్ సరఫరా, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలు పురోగతిపై విస్తృతంగా

2లో



## నీట్ పేపర్ లీక్ బాధ్యత ఎవరిది

యూపీపీఎస్‌సిని చూసి నేర్చుకోండి

విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆందోళనకు బాధ్యులెవరు

నీట్ పేపర్ లీక్‌పై మరోమారు సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ: నీట్ యూజీ పరీక్ష పేపర్ లీక్ వివాదంపై సుప్రీం కోర్టు మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పర్యవేక్షణా యంత్రాంగాలు, సంబంధిత కమిటీలు ఉన్నప్పటికీ ఇంత పెద్ద ఉల్లంఘన ఎలా జరిగిందని కేంద్రాన్ని ప్రశ్నించింది.

## సీఎంగా నేడే డీకేఎస్ ఎంపిక

విధానసౌధలో సాయంత్రం 4 గంటలకు సీఎల్పీ భేటీ

శాసనసభాపక్ష నేతను ఎన్నుకోనున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ఖరారు

ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలతో సిద్దరామయ్య, డీకేఎస్ భేటీ

కొత్త ప్రభుత్వ ఏర్పాటు, కేబినెట్ కూర్పుపై చర్చలు

సోమవారం డీకేఎస్ ప్రమాణ స్వీకారం

2లో

## విద్యామంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలి

దగా డీఎస్సీపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనల వెల్లువ

వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆందోళనలు

లోకేశ్‌కు ఉద్యోగం.. నిరుద్యోగులకు శఠగోపం అంటూ మండిపాటు

డీఎస్సీ అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్



## సీఎంగా నేడే డీకేఎస్ ఎంపిక

బెంగళూరు: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై పూర్తిస్థాయి స్పష్టత రావడంతో గందరగోళానికి తెరపడింది. సీఎం పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేయడంతో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ప్రభుత్వ పగ్గాలు చేపట్టడం దాదాపుగా ఖరారైంది. ఇందుకు అవసరమైన ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై కసరత్తు సాగుతోంది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ వేర్వేరుగా ఢిల్లీకి చేరుకున్నారు. మంత్రివర్గంలో తమ అనుచర వర్గానికి చోటు కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. శనివారం సాయంత్రం 4 గంటలకు బెంగళూరు విధానసౌధలో ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభాపక్ష(సీఎల్పీ) సమావేశం జరగనుంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతోపాటు కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సూర్జేవాలా తదితరులు పాల్గొంటారు. కాంగ్రెస్ అధిష్టానం సూచన మేరకు డీకే శివకుమార్‌ను సీఎల్పీ నేతగా ఎన్నుకోనున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ అభ్యర్థిత్వాన్ని కర్ణాటక కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి రణదీప్ సింగ్ సూర్జేవాలా ప్రతిపాదించనున్నారు. ఈ ప్రతిపాదనకు పార్టీ ఎమ్మెల్యేలు ఆమోదం తెలపాల్సి ఉంది. సీఎల్పీ నేతను ఎన్నుకున్న తర్వాత ఎమ్మెల్యేల మద్దతు లేఖను లోక్‌భవన్‌లో గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌కు అందజేస్తారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని గవర్నర్‌కు తెలియజేస్తారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటూ గవర్నర్ ఆహ్వానిస్తే.. సోమవారం విధానసౌధ వద్ద కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. ప్రమాణ స్వీకార శుభముహూర్తం కోసం ఆయన ఇప్పటికే జ్యోతిష్యులను సంప్రదించినట్లు సమాచారం. సోమవారం మంచి ముహూర్తం ఉందని వారు సూచించినట్లు తెలిసింది. విధానసౌధ ఎదుట ప్రమాణ స్వీకారానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకేఎస్**

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం సిద్ధరామయ్య ఢిల్లీకి చేరుకున్నారు. శుక్రవారం ఉదయం అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేను కలుసుకొని ధన్యవాదాలు తెలియజేశారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటు, మంత్రివర్గం కూర్పుపై సుమారు గంటకు పైగా చర్చించారు. అలాగే సిద్ధరామయ్య రాజకీయ భవిష్యత్తుపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. జాతీయ రాజకీయాల్లోకి రావాల్సిందిగా ఆయనను మరోసారి ఆహ్వానించినట్లు సమాచారం. ఈ సందర్భంగా సిద్ధరామయ్య వెంట ఆయన కుమారుడు యతీంద్ర, సీనియర్ మంత్రి కేజే జార్జ్ కూడా ఉన్నారు. ముఖ్యమంత్రిగా ఇప్పటివరకు తనకు అవకాశం కల్పించినందుకు, సహకరించినందుకు అధిష్టానం పెద్దలకు సిద్ధరామయ్య కృతజ్ఞతలు తెలిపారు. డీకే శివకుమార్ సైతం పార్టీ అగ్రనేతలను కలుసుకున్నారు. మంత్రివర్గంలో తన వర్గం ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరినట్లు తెలుస్తోంది.

## విద్యామంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలి

మెగా డీఎస్సీ పేరుతో చంద్రబాబు సర్కారు దగా చేసిందని టీచర్ పోస్టుల అభ్యర్థులు, నిరుద్యోగులు భగ్గుమన్నారు. డీఎస్సీ అవకతవకలపై వెంటనే సీబీఐతో విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ 2025లో అక్రమాలపై వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విద్యార్థి పోరుకు భారీ స్పందన వచ్చి?చందని. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. నిరుద్యోగులు, టీచర్ అభ్యర్థులు వేలాదిగా తరలివచ్చి చంద్రబాబు ప్రభుత్వంపై మండిపడ్డారు. డీఎస్సీలో అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాలు, ఆర్డీవో కార్యాలయాలు, కలెక్టరేట్ల వద్ద నిరుద్యోగులు, విద్యార్థులు, పార్టీ నేతలు పెద్దఎత్తున ఆందోళనలకు దిగారు. డీఎస్సీ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా దుర్వినియోగం, అర్హతలేని వారికి ఉద్యోగాల కేటాయింపు, పేపర్ లీకేజీ ఆరోపణలు, ఫేక్ సర్టి?టఫికెట్లతో ఎంపికలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ పేరుతో ప్రభుత్వం యువత భవిష్యత్తుతో చెలగాటమాడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు సర్కారు నిర్వాకాలను ఎండగడుతూ నిర్వహించిన నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతమైనట్లు వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పానుగంటి చైతన్య తెలిపారు. శుక్రవారం గుంటూరులో పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లాడ్జి సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద బైఠాయించి వినతి పత్రం సమర్పించారు.

## మాజీమంత్రి గాదె వెంకట్‌రెడ్డి కన్నుమూత

గ్రామంలో గాదె వెంకటరెడ్డి జన్మించాడు. ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీ రాజకీయ అరంగ్రేటం చేశారు. 1967లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పరుచూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచాడు. ఆ తరువాత 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా.. 1978లో జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి రెండు సార్లు మద్దుకూరి నారాయణ రావుపై ఓడిపోయారు. 1983, 1985,1989 ఎన్నికల్లో వరుసగా ఓటమి చవిచూశారు. తిరిగి 1991 ఉప ఎన్నికల్లో అలాగే 1994 సార్వత్రిక ఎన్నికల్లో పరుచూరు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నేదురుమల్లి జనార్ధనరెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశాడు. 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో బాపట్ల నుంచి ఎమ్మెల్యేగా గెలిచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కొణిజేటి రోశయ్య మంత్రివర్గంలో దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేశాడు. ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత జరిగిన 2014 ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు.

# క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో కలిసి పనిచేస్తా

(మొదటి పేజీ తరువాయి)

వారీగా నియమించిన ఇన్‌చార్జ్‌లతో సమన్వయంతో పనిచేయాలి. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలతో మమేకం కావాలి. నా అసెంబ్లీ నియోజకవర్గాన్ని వేరే వారికి అప్పగించండి. నాకు ఏదైనా ఇతర అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యతలు ఇవ్వండి. నేనే వెళ్తా. ఆ నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలతో సమావేశమవుతా. వారితో కలిసి ఎస్ఐఆర్ విషయంలో పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తా..' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు 45 లక్షల పార్టీ సభ్యత్వం చేర్పించామని, పార్టీ సభ్యులు ఒక్కొక్కరు ఇంకో ఓటు వేయించడంతో పార్టీ అధికారంలోకి వచ్చి?చందని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలవాలని, ఇందుకోసం కనీసం కోటి ఓట్లు రావాల్సి ఉంటుందని అన్నారు. అలా రావాలంటే పార్టీకి సంబంధించిన ఒక్క ఓటు కూడా ఎస్ఐఆర్ ద్వారా పోకుండా ఉండాలని, ఇందుకు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలుగా ఉన్న నేతలు, మంత్రులతో సహా అందరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బి. మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం ఇందిరాభవన్‌లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ), అడ్వైజరీ కమిటీ సమావేశాల్లో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తేలిగ్గా తీసుకోవద్దు 'ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తేలిగ్గా తీసుకోవద్దు. ఈ కార్యక్రమంపై పార్టీ పక్షాన అవగాహన పెంచుకోవాలి. ఎస్ఐఆర్ కారణంగా వలసదారుల ఓట్లకు ఇబ్బంది రావచ్చు. వారి ఓట్లు పోకుండా చూడాలి. లంబాడీ, ఆదివాసీ, మైనార్టీ, దళిత, మహిళా ఓట్ల విషయంలో సమస్యలు రావచ్చు. ఈ సమస్యల పరిష్కారమెలా అన్న దానిపై బూత్‌స్థాయి కార్యకర్తలకు అవగాహన కల్పించాలి. గతంలో పార్టీ డిజిటల్ సభ్యత్వం చేర్పించిన వారికి ఈ విషయంలో కీలక బాధ్యతలు అప్పగించాలి. ఎస్ఐఆర్ కోసం 119 అసెంబ్లీ నియోజకవర్గాలు, 17లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్‌చార్జులను నియమించాలి. అసెంబ్లీ ఇన్‌చార్జులు తప్పనిసరిగా నియోజకవర్గాల్లో ఉండాల్సిందే. వారు సరిగా పనిచేస్తేనే ఓట్లు పోకుండా ఉంటాయి. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలకు హైదరాబాద్‌లోని నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించాలి. హైదరాబాద్ నగర పరిధిలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించాలి. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్లస్టర్ వారీ సమావేశాలు నిర్వహించాలి..' అని సీఎం సూచించారు. కొందరు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరుపై ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కేడర్ పూర్తిగా సోషల్ మీడియా వారియర్లుగా మారిపోయి పనిచేసింది.

## తడిసిన ధాన్యం సహా ప్రతి గింజనూ కొంటాం

ధరల విధానం ప్రకారమే తాము ధాన్యాన్ని సేకరిస్తున్నామని, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ యాసంగి సీజన్ పంటలో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండిందని, అందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఇందులో కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని ముందే చెప్పిందని వెల్లడించారు. మిగిలిన అదనపు ధాన్యాన్ని రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వమే అప్పు చేసి మరి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ యాసంగి పంటలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు మంత్రి తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, అక్కడ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఇప్పటికే రూ.13,050 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

**రవాణా కోసం ప్రత్యేక చర్యలు**

ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇసుక లారీలను, అలాగే ఇతర ఫ్యాక్టరీల్లో నడిచే భారీ వాహనాలను కూడా ధాన్యం సేకరణకు ఉపయోగించాలని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఇందుకోసం వాహనాలను కేటాయించాలని ఆయా యాజమాన్యాలను కోరినట్లు తెలిపారు. అయితే, ప్రస్తుతం హమాలీల కొరత కొంత వేధిస్తోందని, బీహార్, బెంగాల్ రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికులపైనే ఇందుకు ఎక్కువగా ఆధారపడాల్సి వస్తోందని మంత్రి వివరించారు. ఈ ఇబ్బందులను కూడా అధిగమించి కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## పవన్ ఒక ప్యాకేజ్ స్టార్..

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా కలకలం రేపుతున్నాయి.ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్‌ను విమర్శించే స్థాయి, అర్హత పవన్ కల్యాణ్‌కు లేవని అనిరుధ్ రెడ్డి అన్నారు. "దమ్ముంటే తెలంగాణకు వచ్చి ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేయండి. ఆయన ఇంటి ముందు నేను అడ్డుగా నిలబడతా" అంటూ పవన్‌కు బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణ బిడ్డల జోలికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఎవరైనా రావాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, అవసరమైతే మళ్లీ 'గో బ్యాక్ ఆంధ్ర' ఉద్యమం మొదలవుతుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.ఈ సందర్భంగా ఏపీ రాజకీయ నేతల తీరుపై ఆయన మండిపడ్డారు. "మీరంతా ఉండేది హైదరాబాద్‌లో, ఆస్తులు సంపాదించుకునేది ఇక్కడే. మరి అన్ని వేల కోట్లు పెట్టి అమరావతిని ఎందుకు కట్టుకుంటున్నారు?" అని ప్రశ్నించారు. రాజకీయాల కోసం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం సరికాదని, తెలంగాణ ప్రజలను తక్కువ చేసి మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఏపీలో రూ.22 వేల కోట్లతో భారీ విద్యుత్ కారిడార్..

(మొదటి పేజీ తరువాయి)

చర్చించారు.గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద చేపట్టనున్న చర్యలపై సీఎం ఆరా తీయగా, అధికారులు పూర్తి వివరాలు అందించారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే 18 గిగావాట్ల హరిత విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో 11 గిగావాట్ల సౌర విద్యుత్, 7 గిగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ఉంటుందని వివరించారు. ఈ కారిడార్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,261 కిలోమీటర్ల మేర కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు వేయనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు, 9,500 మెగావాట్ల సామర్థ్యంతో ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో ఐదు భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కారిడార్ పూర్తయితే రాష్ట్రంలో ఏర్పాటయ్యే డేటా సెంటర్లకు నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని, తద్వారా భారీ పెట్టుబడులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టును కాలపరిమితితో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**పీఎం సూర్యఘర్ అమలులో వేగం పెంచాలి**

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం అమలులో ఏపీ ప్రస్తుతం దేశంలో నాలుగో స్థానంలో ఉందని, అగ్రస్థానానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సీఎం ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని, మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు రూ.20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు బిగించే లక్ష్యాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భవనాలపై 200 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసే పనులు వేగవంతం చేయాలన్నారు. రెస్కో మోడల్‌లో, నెట్ మీటరింగ్ విధానంలో ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలను ఎంపిక చేసినట్లు చెప్పారు. అలాగే, 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో 'నెట్ జీరో' విధానంలో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

**సాంకేతికతతో విద్యుత్ నష్టాలకు చెక్**

దేశంలోనే తొలిసారిగా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన 'ప్రవాహ్' సంస్థ సహకారంతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ద్వారా 'డిజిటల్ ట్విన్ గ్రిడ్' రూపొందిస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సాంకేతిక నష్టాలను తగ్గించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. మరోవైపు, రాష్ట్రంలో 131 ప్రాంతాల్లో 577 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించినట్లు వెల్లడించారు. వచ్చే ఆరు నెలల్లో రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ ఏడాది మే 21న రాష్ట్రంలో అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని గుర్తుచేశారు. సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుతో వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) ప్రతినిధుల బృందం భేటీ అయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి థీమాటిక్ 'సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్' కార్యాచరణపై చర్చించారు.

## నీట్ పేపర్ లీక్ బాధ్యత ఎవరిది

ఇలాంటి సంఘటన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర మానసిక క్షోభను కలిగిస్తుందని, వారిని ఇలా నిరాశపెట్టడం సరికాదని అభిప్రాయపడింది. పేపర్ లీక్ విషయంలో లోపాలకు జవాబుదారీతనం ఉండాల్సిందేనని, అప్పటి వరకు అసలు సమస్య ఆగదని వ్యాఖ్యానించింది.అయితే, యువత ఆందోళనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటోందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీం ధర్మాసనానికి వెల్లడించారు. పరిస్థితిని ప్రధానమంత్రి కూడా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. జూన్ 21న మరోసారి నిర్వహించే నీట్-యూజీ పరీక్ష కోసం కొత్త యంత్రాంగాలను ఏర్పాటు చేశామన్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిస్పందన తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించిన సుప్రీం ధర్మాసనం.. తదుపరి విచారణను జులై రెండో వారానికి వాయిదా వేసింది. నీట్ పేపర్ లీక్ ఉదంతంపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై(ఎన్‌టీఏ) పలు ప్రశ్నలు సంధించింది. ఇన్ని నిఘా వ్యవస్థలు, కమిటీలు ఉన్నా పేపర్ ఎలా లీకైందని ప్రశ్నించింది. యూపీఎస్సీలో ఇలాంటి ఉదంతాలు ఎప్పుడూ వెలుగుచూడలేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. యూపీఎస్సీని చూసి నేర్చుకోవాలని ఎన్‌టీఏకు సూచించింది. నీట్ వ్యవస్థ ప్రక్షాళనకు కేంద్రం ఏర్పాటు చేసిన హైలెవెల్ కమిటీ ఛైర్మన్, ఇస్రో మాజీ చీఫ్ డా. రాధాకృష్ణన్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌టీఏ, డా. రాధాకృష్ణన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లను సర్వోన్నత న్యాయస్థానం పరిశీలించింది. కేంద్రం తన ఎఫిడవిట్ దాఖలు చేసేందుకు న్యాయస్థానం అదనపు గడువు ఇచ్చింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నరసింహ మాట్లాడుతూ పేపర్ లీక్‌కు ఆస్కారం కల్పించిన పరిస్థితులు ఏమిటని డా. రాధాకృష్ణన్‌ను కోర్టు ప్రశ్నించారు.

## సెక్స్ వర్కర్లపై దాడులు సరికాదు

న్యూఢిల్లీ:స్వచ్ఛందంగా ప్రాస్టిట్యూషన్‌ను ఎంచుకోవడం, మానవ అక్రమ రవాణా బారినపడి సెక్స్ వర్క్‌లోకి దిగడం మధ్య స్పష్టమైన తేడా ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇష్టపూర్వకంగా సెక్స్ వర్క్ చేసే వయోజనులను వేధించవద్దని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. సెక్స్ వర్కర్లకు చట్టపరంగా సమాన రక్షణ ఉండాలని పేర్కొంది. దాడుల సమయంలో వారి గుర్తింపును వెల్లడించొద్దని మీడియాకు కూడా వార్నింగ్ ఇచ్చింది. దేశంలో మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు సమగ్ర మార్గదర్శకాలు జారీ చేసింది. స్వచ్ఛందంగా సెక్స్ వర్క్‌ను ఎంచుకున్న వారికి, మానవ అక్రమ రవాణా ముఠాల బారిన పడి ఈ రొంపిలో కూరుకుపోయిన బాధితులకు మధ్య తేడాను గుర్తించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సొంత ఇష్టంతో సెక్స్ వర్క్ నిర్వహించే వయోజనులపై దాడులు చేయడం, క్రిమినల్ కేసులు పెట్టడం చట్టవిరుద్ధమని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరికీ గౌరవంగా జీవించే హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేవలం లైంగిక వృత్తిలో తల్లి ఉందనే ఏకైక కారణంతో ఆమె నుంచి బిడ్డను బలవంతంగా వేరు చేయలేరని కూడా సుప్రీం కోర్టు పేర్కొంది. రెస్క్యూ ఆపరేషన్ల సమయంలో సెక్స్ వర్కర్ల ఫోటోలు, వీడియోలు ప్రసారం చేయడం నేరమని పేర్కొంది.

## కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు...

కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. కర్ణాటకలో త్వరలో రాజ్యసభ ఎన్నికలు ఉన్నాయి. ఇలాంటి సమయంలో ఆమె పార్టీ అగ్రనాయకుడితో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీలో జరిగిన ఈ భేటీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉన్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సీటును షర్మిల కోరుతున్నట్లు మీడియాలో ప్రచారం సాగుతోంది. వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన సమయంలో షర్మిలకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రాజ్యసభ సీటును హామీ ఇచ్చిందని తెలుస్తోంది. ఇప్పుడు కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో, ఏపీలో పార్టీని బలోపేతం చేయడానికి, రాజ్యసభలో కాంగ్రెస్ తరఫున ఏపీ గొంతును వినిపించడానికి తనకు రాజ్యసభ సీటును ఇవ్వాలని ఆమె కోరుతున్నారని తెలుస్తోంది.

# పెద్దకంజర్ల మల్లన్న స్వామి, బీరప్ప దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

## ఐనోలు సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు,మే 29,ప్రభాత సూర్య :** ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని పెద్దకంజర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి దేవాలయాల నిర్మాణాలను సొంత నిధులతో అతి త్వరలో పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం పెద్ద కంజర్ల గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పుర ప్రముఖులతో కలిసి ఆలయ నిర్మాణాలను పరిశీలించారు. గతంలో ఆలయ నిర్మాణాల కోసం 10 లక్షల రూపాయల విరాళాలు అందించినట్లు తెలిపారు. మరో మూడు నెలల్లో ఆలయ నిర్మాణాలు పూర్తి చేసేలా 40 లక్షల రూపాయల విరాళం అందించనున్నట్లు తెలిపారు. గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ఫంక్షన్ హాల్, మైనార్టీ ఫంక్షన్ హాల్స్ బ్యాలెన్స్ పనులు త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. చిన్న కంజర్ల రహదారిని సైతం విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా నూతన దేవాలయాలు, మసీదులు, ఆశిర్ఖానాలు, చర్చిలను సొంత నిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

**ఐనోలు సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక**

ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఐనోలు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని.. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను నివేదిక రూపంలో తనకు అందించాలని.. త్వరలో గ్రామంలో పర్యటించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, అంతిరెడ్డి, శ్రీనివాస్, దుర్గారెడ్డి, హరీష్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు శివారెడ్డి, సల్మాన్ ఖాన్, నసీమా బేగం, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## పందిర్లపల్లి చెరువులో చేపల వేటకు వెళ్లి వ్యక్తిగల్లంతు

**మిర్యాలగూడ మే 29:- (ప్రభాత సూర్య)** మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి గ్రామం నూకల శంకర్ ముదిరాజ్ (38)తప్పిపోయిన వ్యక్తి తనకు పొరుగువారైన మరో ముగ్గురు మత్స్యకారులతో కలిసి గురువారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో యాద్గార్ పల్లి గ్రామ శివారు పందిర్లపల్లి చెరువులో చేపల వలలు వేయుటకు వెళ్లి బలమైన గాలుల ప్రభావంతో ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయి మునిగిపోయాడు. మునిగి పోయిన వ్యక్తి కోసం ఎన్డిఆర్ఎఫ్ టీం వెతుకుతున్నారు. ఇప్పటివరకు అతని మృతదేహం లభించలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తండ్రి నూకల లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు.



## మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఈడిఎం చల్లా దుర్గారావు





**మాడుగులపల్లి, మే 29 (ప్రభాత సూర్య ):** మండల కేంద్రంలోని మీసేవ ఆధార్ కేంద్రాన్ని నల్లగొండ జిల్లా ఈడిఎం (ఎలక్ట్రానిక్ డిస్ట్రిక్ట్ మేనేజర్) చల్లా దుర్గారావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు కేంద్రంలో నిర్వహిస్తున్న ఆన్లైన్ సేవలు, వివిధ ధ్రువపత్రాల దరఖాస్తులు స్టేషనరీని ఆయన స్వయంగా నిశితంగా పరిశీలించారు.

**ప్రజలతో ముఖాముఖి**

తనిఖీలో భాగంగా మీసేవ సర్వీసుల కోసం వచ్చిన మండల ప్రజలతో చల్లా దుర్గారావు నేరుగా మాట్లాడారు కేంద్రంలో సేవలు సకాలంలో అందుతున్నాయా? నిర్వాహకుల తీరు ఎలా ఉంది? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

**జిల్లా ఈడిఎం చల్లా దుర్గారావు కీలక ఆదేశాలు**

ఈ సందర్భంగా చల్లా దుర్గారావు మాట్లాడుతూ మీసేవ కేంద్రాల్లో ప్రజలు అప్లికేషన్ చేసుకున్న తర్వాత ఆ దరఖాస్తు పత్రాలను (హార్డ్ కాపీలను) మళ్లీ ఎక్కడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు దరఖాస్తు ప్రక్రియ పూర్తి కాగానే ఆన్లైన్ లోనే నేరుగా అప్లికేషన్ అప్లోడ్ అయిపోతుందని, కాబట్టి ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని వివరించారు. కేంద్రానికి వచ్చే మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా సేవలు అందించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన రుసుములను మాత్రమే వసూలు చేయాలని, అధిక రుసుములు వసూలు చేయకూడదని మీసేవ యాజమాన్యానికి చల్లా దుర్గారావు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డిస్టిక్ మేనేజర్ శివ మీసేవ కేంద్ర నిర్వాహకులు, సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

## నిర్మాణ రంగం సమస్యలను దృష్టిలో పెట్టుకుని సెంట్రింగ్ కాంట్రాక్టర్ లు సమ్మె విరమించాలి..

### గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ సూచన..



**మియాపూర్ ప్రభత సూర్య :** గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక వర్గ సభ్యుల సమావేశమును గురువారం నాడు నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమ్మె, నిర్మాణరంగం ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించడం జరిగింది. సమావేశంలో అసోసియేషన్ చైర్మన్ మిరియాల రాఘవరావు మాట్లాడుతూ సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమ్మె ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా రేట్లు పెంచమనడం సమంజసం కాదని అన్నారు. నిర్మాణరంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సెంట్రింగ్ కాంట్రాక్టర్లు సమ్మె విరమించాలని కోరారు.అసోసియేషన్ ప్రెసిడెంట్.రాజా రెడ్డి మాట్లాడుతూ ఒకపక్క జరుగుతున్న యుద్ధాల వల్ల పెరుగుతున్న మెటీరియల్ ధరలు తోపాటు ఈ సమ్మె కారణంగా చిన్న బిల్డర్స్ చాలా సమస్యలను ఎదుర్కొంటున్నట్టుగా వాపోయారు. అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం మార్కెట్ విలువలను పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలు ఈ సమయంలో చాలా ఇబ్బందిగా ఉంటుందని మరియు ఎస్ ఎఫ్.టి రేట్లు పెరగకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పి.బి.ఎస్. విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్ అధ్వానంగా ఉందని, బిల్డింగ్ కంప్లీట్ అయిన తర్వాత కూడా ట్రాన్స్ఫార్మర్స్ పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందులు దాని కారణంగా కస్టమర్ల ద్వారా జరుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము ట్రాన్స్ఫార్మర్లు ఆక్యుపెన్సి సర్టిఫికెట్ తో ముడి పెట్టకుండా పనిచేసుకునే విధంగా చూడాలని రిజిస్ట్రేషన్ చార్జెస్ పర్సంటేజ్ ని లొగడ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ సమయంలో తగ్గించినట్లుగా, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా తగ్గించి కస్టమర్స్ కు చేయూతను అందించాలని కోరారు. టెక్నికల్ అడ్వైజర్ సుమా రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం బిల్డింగ్ పర్మిషన్ టైం లో కలెక్ట్ చేస్తున్న లేబర్ సెస్ నుండి సెంట్రింగ్ కాంట్రాక్టర్లకు న్యాయం చేయాలని కోరారు ఈ సమావేశంలో పులి మురళి , ఉపేందర్ రెడ్డి, చక్రపాణి, వాసుదేవరావు, రామకృష్ణ, విజయ ప్రతాపరెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి వాముకు నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు



**మిర్యాలగూడ మే 29:- (ప్రభాత సూర్య)** మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన చౌగాని భిక్షం చెందిన పది ఎకరాల వ్యవసాయ పొలానికి సంబంధించిన గడ్డిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి పదిన్నర గంటలకు మంట పెట్టినారని అదే సమయంలో గబ్బిలాల ఎల్లయ్య అను తడకమళ్ళ గ్రామస్తుడు గడ్డివాము నుండి బయటికి రావడం చూసినారని అతనిపై అనుమానం ఉన్నదని శనివారం ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు. సదరు అనుమానం ఉన్న గబ్బిలాల ఎల్లయ్య హైదరాబాదులో ఆటో నడుపుకుంటూ నిన్న తన బావ ఇంటికి డబ్బులు అడగడం కోసమే తక్కెళ్ళపాడుకు వచ్చాడు.ప్రస్తుతం కేసు విచారణ చెద్దున్నామన్నారు. గడ్డి వాము దగ్ధం విషయములో ఎటువంటి రాజకీయ ప్రతికార చర్యలు లేవన్నారు.



## ఈనెల 31న హైదరాబాదులో జరిగే ఉద్యమకారుల ప్రతినిధి సభను జయప్రదం చేయండి - జోగు అంజన్న

**వలిగొండ, మే 29(ప్రభాత సూర్య):** ఈనెల 31న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగే ఉద్యమకారుల ఫోరం ప్రతినిధుల సభకు ఉద్యమకారులు అందరు హాజరై జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఉద్యమకారుల ఫోరం ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టేందుకు ఉద్యమకారులను గుర్తించేందుకు కేకే కంపెనీ వేయడం హర్షనీయమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేకే కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం కేకే కమిటీ ముఖ్య నాయకులు ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులతో భేటీలో పాల్గొని ఉద్యమకారుల ఫోరం నాయకుల సలహాలు సూచనలు స్వీకరిస్తారు. కావున ఉద్యమకారులందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, జిల్లా కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కదిరేణి స్వామి,మల్లం వెంకటేశం,బొడిగే సుదర్శన్,ఐటి పాముల పుష్పమ్మ, ఎక్కల దేవి శ్రీనివాస్, కొండూరు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**చౌటుప్పల్, మే 29, ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రం బంగారుగడ్డ కాలనీలోని తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో తాత్కాలిక పద్ధతిలో బోధించేందుకు అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చౌటుప్పల్ తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టీ.విజిత శుక్రవారం పత్రికకి ఇచ్చిన ఓ ప్రకటనలో తెలిపారు.కళాశాల స్థాయిలో గణితం,భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం, జంతు శాస్త్రం, సంస్కృతం, ఆంగ్లం సబ్జెక్టులను బోధించేందుకు అలాగే పాఠశాల స్థాయిలో పిజిటి హిందీ,గణితం, టీజీటీ తెలుగు, ఆంగ్లము, గణితం,సాంఘిక శాస్త్రాలను ఆంగ్లంలో బోధించేందుకు సంబంధిత సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, బిఈడి కలిగిన అర్హులైన అభ్యర్థులు బయోడేటా, సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ లతో వచ్చే నెల జూన్ 01వా తేదీ లోపు సంబంధిత పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ టి. విజిత పేర్కొన్నారు.

## గట్టుపల్.పోలీస్.స్టేషన్.లోరోడ్డు ప్రమాదాల.అవగాహన సదస్సు



**గట్టుపల్ ప్రభాత సూర్య. మే 29:**నల్గొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశానుసారం గట్టుపల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంజీవరెడ్డి. ఆధ్వర్యంలో గట్టుపల్.జాగృతిపోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు మిషన్ త్రిబుల్ ఆర్ గంజాయి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్ధాలు సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మహిళ వేధింపులపై ఫోక్సో చట్టాలపై అవగాహన. బాల్యవివాహాలను నివారణ.క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్.మానవ అక్రమ రవాణా కల్తీ విత్తనాల నుండి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలగు అంశాలపై జాగృతి పోలీస్ కళాబృందం నల్గొండ జిల్లా పోలీస్ కళాబృందం ఆటపాట కార్యక్రమాలు నిర్వహించడం జరిగింద.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గట్టుపల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంజీవరెడ్డి. వారి సిబ్బంది ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు డి టి ఆర్ బి మరియు జాగృతి పోలీస్ కళాబృందం ప్రజలు తదిపర్లు.పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఘరానా మోసం

ఐకెపి నిర్వాహకుల, మిల్లర్ల కుమ్మక్కు.

ఐకెపిలో ప్రతి 40 బస్తాలకి ఒక బస్తా కోత.

మిల్లర్ల కోతకు అంగీకరిస్తేనే దిగుమతి.

మీల్లర్లు లారీకి 10 క్వింటాల నుంచి 20 కింటాల ధాన్యం దోచుకుంటున్నారు.

లారీ డ్రైవర్లకు ఒక బస్తాకి రెండు రూపాయలు ఇవ్వాలి.

దిక్కుతోచని పరిస్థితిలో విక్రయిస్తున్న కర్షకులు.



**మాడుగులపల్లి మే 29 (ప్రభాత సూర్య ):** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఐకెపి, మిల్లర్లు దోచుకుంటున్నారని అడిగేవారే లేకుండా పోయారు. రైతులకు అండగా నిలవాల్సిన వారు మొహం చాటేస్తున్నారు. కళ్ళముందే అన్యాయం జరుగుతున్న పట్టించుకోవడం లేదు. కొనుగోలు కేంద్రాల ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు నష్టపోతూనే ఉన్నామని రైతులు వాపోతున్నారు. ఐకెపి సెంటర్ల, మిల్లర్ల మాయాజాలంతో తీవ్ర నష్టం వాటిల్లుతోందని నెత్తినూరు కొట్టుకుంటున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరు అధికారంలో ఉన్న మా పరిస్థితి ఇలాగే ఉంటుందని అన్నదాతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తిప్పర్తి పిఎసిఎస్ ఆధ్వర్యంలో పలు ఐకెపి సెంటర్లు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40.600 కేజీలు తూకం వేయాలి. కానీ ఇక్కడ 41 కేజీలు జోకుతున్నారు. ఇంతటితో ఆగకుండా ప్రతి 40 బస్తాలకి ఒక బస్తా కోత విధిస్తున్నారు. మిల్లర్లు కొర్రీలు పెడుతూ క్వింటాలు మింగేస్తున్నారు. దీనికి తోడు లారీలకు ఒక బస్తా కి రెండు రూపాయల చొప్పున లారీ డ్రైవర్లకు చెల్లించాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు.

**ఐకెపి, మిల్లర్ల మాయాజాలంలో రైతులు నిండా మునుగుతున్నారు**

ధాన్యం కొనుగోలు కేంద్రంలో తరువు పేరుతో 41 కేజీలు తూకం వేస్తున్నారు. అదనంగా 40 బస్తాలకు ఒక బస్తా కోత విధిస్తున్నారు. ఓసారి కొనుగోలు కేంద్రంలో.. మరోసారి మిల్లుల వద్ద తరుగు పేరుతో క్వింటాలకు క్వింటాలు మింగేస్తున్నారు. మరోపక్క ట్రూ కాలర్ లోను వ్యత్యాసం కనిపిస్తోంది. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తాలు శాతం చూసే దాన్యం సేకరిస్తుండగా మిల్లర్లు తరుగు పేరుతో మరోసారి దోపిడీకి పాల్పడుతున్నారు. విధి లేని పరిస్థితుల్లో మిల్లర్ల మాటకు కట్టుబడి దాన్యం విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389, సాధారణ ధాన్యానికి రూ.2369 ప్రకటించింది. కొనుగోలు కేంద్రాలలో క్వింటాలకు సంచి బరువు తరువు కలుపుకొని కిలోకు 200 గ్రాములు తీసివేయాలని నిబంధన ఉంది. కానీ ఇది ఎక్కడ అమలు కావడం లేదు. మిల్లర్లు కొర్రీలు పెడుతుండడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. కొనుగోలు కేంద్రాల వద్ద బ్యాగు నుంచి రెండు నుంచి మూడు కిలోల తరుగు తీస్తున్నారు. ఇదే కాకుండా మిల్లర్లు నాలుగు నుంచి ఐదు కిలోల వరకు తరుగు తీస్తున్నారు. ఇందుకు అంగీకరిస్తేనే మీ ధాన్యం తీసుకుంటామని లేదంటే తీసుకోమని తెగేసి చెప్తున్నారు. దీంతో దిక్కు తోచని పరిస్థితుల్లో నష్టం వచ్చిన ధాన్యం విక్రయించాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ట్రక్ సీట్ లో మోసం**

ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ఇద్దరు నుంచి ముగ్గురు రైతుల ధాన్యాన్ని 41 కేజీల చొప్పున తూకం వేస్తున్నారు. ప్రతి 40 బస్తాలకు ఒక బస్తా కట్ చేస్తున్నారు. లారీల్లో 608 బస్తాలు వేసి ట్రక్ పట్టీలో 593 గా రాస్తున్నారు. లారీలు 608 బస్తాలు పేర్కొంటూ మొత్తం243.13 క్వింటాలుగా ట్రక్ షీట్ రాశారు. వాస్తవానికి 608 బస్తాలకు 249.28 క్వింటాలు అవుతుంది. కానీ నిర్వాహకులు మిల్లర్లు కుమ్మక్కై ఒక్కో లారీలు సుమారు 10 కిటాల నుంచి 20 కింటాల ధాన్యాన్ని రైతుల నుంచి దోచేస్తున్నారు. అయినా కూడా దిక్కుతోచని పరిస్థితుల్లో ధాన్యాన్ని విక్రయిస్తున్నామని కర్షకులు వాపోతున్నారు.




## కీబోర్డ్ ప్లేయర్ గా గిన్నిస్ రికార్డ్ సాధించిన డాక్టర్ పల్లా శాంతకుమారి

**మిర్యాలగూడ, మే 29:- (ప్రభాత సూర్య):** నిరవధికంగా కీబోర్డ్ వాయించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించింది దామరచర్ల మండల కేంద్రానికి చెందిన డాక్టర్ పల్లా శాంతకుమారి. శుక్రవారం హైదరాబాదులోని గచ్చిబౌలిలో విక్టరీ ఆడిటోరియం ప్రాంగణంలో గిన్నిస్ అచీవర్స్ మీట్లో అవార్డు ఆమె అందుకున్నారు. గత ఫిబ్రవరి 2న హైదరాబాదులో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో ఆగకుండా గంటపాటు కీబోర్డ్ వాయించడంలో పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో 22 దేశాల నుండి 2000 మంది కీబోర్డ్ వాయిద్య కళాకారులు పాల్గొన్నారు. అందులో 777 మంది విద్యార్థులు ప్రతిభ చూపి ఎంపిక కాగా వారిలో మొదటి స్థానంలో నిలిచారు డాక్టర్ శాంతకుమారి. హల్లేల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు ఆగస్టు దండింగి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. గిన్నిస్ రికార్డు సాధించిన డాక్టర్ శాంతా కుమారిని గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు అభినందించారు. ముమ్ముందు మరిన్ని రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

## ఆరోగ్య శిశువుకు జన్మనివ్వాలనుకునే వారు 1000గోల్డెన్ డేస్ పాటించాలి :సీడీపీఓ రేఖల మమత



**మిర్యాలగూడ , మే 29:- (ప్రభాత సూర్య) :** ఆరోగ్య శిశువుకు జన్మనివ్వాలనుకుంటే 1000 రోజుల గోల్డెన్ డేస్ లో పౌష్టిహారం తీసుకోవాలని మిర్యాలగూడ సీడీపీఓ రేఖల మమత కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల మహిళా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ ఇస్లాంపుర సెక్టార్ పరిధిలోని కలాల్వాడ అంగన్వాడీ కేంద్రంలో మొదటి 1000 రోజులు బిడ్డ జీవితానికి బలమైన పునాది అవగాహనా కార్యక్రమంనిర్వహించగా సీడీపీఓ మమత మాట్లాడుతూ తల్లి గర్భం ధరించిన రోజు నుండి ప్రసవ సమయం వరకు 270 రోజులు పుట్టిన రోజు నుండి మొదటి సంవత్సరం 365 రోజులు 2వ సంవత్సరం 365 రోజులు మొత్తం 1000 రోజులు బిడ్డకు గోల్డెన్ డేస్ అంటారు గర్భంతో ఉన్నప్పుడు గర్భ...

## కోహెడ భూ రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్ సి నారాయణ రెడ్డి కి వినతి

### బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** కోహెడ భూ రైతులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి శుక్రవారం కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం కోసం ఇప్పటికే కేటాయించిన భూమిని పక్కనబెట్టి, ప్రస్తుతం సర్వే నం. 167/1లో సుమారు 264 ఎకరాల భూమిని తీసుకుంటున్న సందర్భంగా ఈ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న సుమారు 160 మంది రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఈ భూమిలో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న రైతుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన విధంగా సరైన నష్టపరిహారం అందించి రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరినట్టు తెలిపారు. అలాగే జూన్ 3న ఫ్రూట్ మార్కెట్ కు శంకుస్థాపన జరగనున్నట్లు సమాచారం అందడంతో ఆలోపు పేద రైతుల జీవన భద్రతను పరిరక్షించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, సమస్యపై ప్రశ్నిస్తున్న అమాయక రైతులపై అరెస్టులు, బెదిరింపులు, దాడుల వంటి చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్ ను ఏపీ డిప్యూటీ సిఎం పవన్ అరెస్టు చేస్తామనడం అవగాహన రాహిత్యం, రాజ్యాంగం విరుద్ధం :సిపిఎం నేత మల్లేష్



**మిర్యాలగూడ, మే 29:-( ప్రభాత సూర్య):** ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మాజీ శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ నాగేశ్వర్ ను అరెస్టు చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటన చేయడం అర్థరాహితం రాజ్యాంగ విరుద్ధమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బి కార్ మల్లేష్ అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 19వ ఏ ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛను కల్పించిందని దీన్ని హరించటం సరికాదన్నారు. ఆయన మాటల్లో కులం ప్రాంతం ప్రస్తావన లేకుండా కులచిచ్చు పెట్టడానికి ప్రయత్నించారని ఆరోపించడం అర్థరహితమన్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాటల్లో కులం ప్రాంతం ప్రస్తావన తెచ్చారని దానికి ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. నాగేశ్వర్ ఆంధ్ర ప్రదేశ్ గురించే కాక ప్రపంచంలోని అనేక దేశాలు ప్రాంతాల గురించి మాట్లాడి పరిస్థితులను చక్కబెట్టే ప్రయత్నం చేస్తారని వారు తెలిపారు. ఆదాయం వచ్చే రైల్వే జోన్ తీసేసి విశాఖపట్నం రైల్వే జోన్ ఇస్తే, పామర్రులో ఓఎన్జిసి విలువైన ఆయిల్ నిక్షేపాలను కనుగొంటే, దుర్మార్గ చరిత్ర కలిగిన వేదాంతంకు అప్పగిస్తే ఏపీలో ఏ ఒక్క పార్టీ అడగకపోవడ్డాన్ని తప్పుపట్టారన్నారు. వ్యక్తిగతంగా ఆయన దూషించటం అరెస్టు చేస్తాననడం సరికాదని ఇలాంటి చౌకబారు విమర్శలతో ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేయొద్దన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి సిఐటియు నాయకులు మల్లు గౌతంరెడ్డి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## వడ్లు కొనుగోలు వేగవంతం చేయాలని ఆందోళన కార్యక్రమం చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ...



ఆలేరు మే 29 ప్రభాత సూర్య..: ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ వద్ద సిద్దిపేట ఆలేరు రోడ్డును దిగ్బంధం చేసిన రైతులు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పండించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనుగోలు ప్రారంభమై దాదాపు రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు 35 శాతం మాత్రమే కొనుగోలు జరిగిందని, ఇంకా 65% ధాన్యం కల్లాల్లోనే ఉండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోహిణి కార్తె వచ్చిన కూడా ధాన్యం కొనుగోలు పూర్తి చేయక రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సైకిల్ యాత్ర చేస్తూ వారం రోజుల్లో వడ్ల కొనుగోలు పూర్తి చేస్తామని రైతాంగాన్ని ఆదుకుంటామని చెప్పటం కేవలం అబద్ధ హామీలేనని ఆరోపించారు. రైతుల సమస్యలు పట్టించు కోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, రాబోయే రోజుల్లో రైతులే తగిన బుద్ధి చెపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాకమ్మ వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జంగా స్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మామిడాల సోమయ్య, బాల మల్లేష్, మామిడాల భానుచందర్, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, తీరాల శంకర్, బాలరాజు, ప్రవీణ్, గడ్డం నాగరాజు, నరేష్, శంకరయ్య పాండు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం చెరువులో యువతి మృతదేహం లభ్యం.....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువులో శుక్రవారం ఉదయం ఓ గుర్తుతెలియని యువతి మృతదేహం లభ్యమైంది. ఉదయం 11 గంటల సమయంలో ఓ మహిళ దుర్గం చెరువులో దూకిందన్న సమాచారం అందడంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని హైడ్రా సిబ్బంది సహాయంతో నీటిలో గాలింపు చేపట్టగా మృతదేహాన్ని బయటకు తీశారు. మృతురాలి వయస్సు సుమారు 25 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు తెలిపారు. ఆమె చామనచాయ రంగుతో, నలుపు రంగు వెంట్రుకలతో ఉండి, నలుపు రంగు చుడిదార్, క్రీమ్ రంగు లెగ్గిన్ ధరించి ఉన్నట్లు గుర్తించారు. మృతురాలి వివరాలు ఇంకా తెలియరాలేదని, ఆమె గురించి ఏవైనా వివరాలు తెలిసిన వారు మాదాపూర్ పోలీస్‌స్టేషన్ సెల్ నంబర్ 8712663109 లేదా ఎస్. ఎచ్. ఓ. కృష్ణ మోహన్ మాదాపూర్ 8712663100కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# గో టు విలేజ్ – మాదిగ పల్లెలకు తరలండి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి ..

### పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన 40 రోజుల కార్యచరణను విజయవంతం చేయండి..

### బిర్రు మహేందర్ మాదిగ దళిత రత్న అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ ...



**ఆలేరు మే 29 ప్రభాత సూర్య... :** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విద్యా , సంస్థగత నిర్మాణం , జెండా ఆవిష్కరణల కోసం మాదిగ పల్లెల్లోకి ప్రతి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు మాదిగ యువతను చైతన్యం చేసే విధంగా ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కందుల నరసింగరావు మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లు పోరాటం చేసి వర్గీకరణ సాధించుకున్నామని, ఈ సాధించుకున్న వర్గీకరణ ఫలాలను మన జాతి బిడ్డలు అందిపుచ్చుకునేలా వారిని చైతన్యం చేయడం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా గో టు విలేజ్ మాదిగ పల్లెలకు తరలండి కార్యక్రమం ఈనెల 25 నుండి మొదలుకొని జూలై 05 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .అలాగే అన్ని మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు నూతన కమిటీల నిర్మాణం జరగాలని అలాగే ఎక్కడైతే గ్రామాలలో నూతన కమిటీలు నిర్మాణం జరగలేదో అక్కడ ఎంఆర్పిఎస్ మరియు ఎంఎస్పి అనుబంధ సంఘాల గ్రామ కమిటీలు నిర్మాణం చేసి అలాగే ఎక్కడైతే గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గద్దెల నిర్మాణం జరగలేదో అక్కడ నూతన గద్దెనిర్మాణాలు చేయాలని తెలిపారు. మాదిగలకు పండుగ దినోత్సవం అయినా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం జూలై 7 తోని 32వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు జరిపించి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. నూతన గ్రామ కమిటీ వేయడం జరిగిందని అన్నారు. ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా ఆడపు కరుణాకర్ మాదిగ, అధికార ప్రతినిధిగా జేరుపోతుల పవన్ కళ్యాణ్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కంతి మహేష్ మాదిగ ,కార్యదర్శిగా మలపురం కిషోర్ మాదిగ, సహాయ కార్యదర్శిగా పి కంతి రాజకుమార్ మాదిగ, కమిటీ సభ్యులుగా ఆడపు వంశీ మాదిగ ,పుట్టల సంపత్ మాదిగ, కంతి నవీన్ మాదిగ, కంతి బన్ని మాదిగ, కంతి సుధీర్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ గ్రామ అధ్యక్షులుగా కళ్లెం సాయికుమార్ మాదిగ, అధికార ప్రతినిధిగా ఆడెపు వంశి మాదిగ, కార్యదర్శిగా పుట్టల అర్జున్ మాదిగ, సహాయ కార్యదర్శిగా కళ్లెపు దీక్షిత్ మాదిగ, కమిటీ సభ్యులుగా బంగారు సాయి తేజ మాదిగ, కళ్లెం రవి మాదిగ, పుట్టల సాగర్ మాదిగ, పుట్టల నితీష్ మాదిగ, చిలుకు సిద్దు మాదిగ ,కంతి భాను మాదిగ ,విహెచ్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా పుట్టల దేవేందర్ మాదిగ ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎమ్మెస్ ఎఫ్ విహెచ్పిఎస్ నూతన గ్రామ కమిటీలు వేసుకోవడం జరిగిందని తెలిపారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారిన మూసాపేట్ డివిజన్

### లక్ష కొట్టు ఫ్లోర్ కట్టు, అనుమతులకు మించి అంతస్తులు...!

### ముడుపులు ఇస్తేనే సక్రమం....ఈయకపోతే అక్రమం..!

### ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

### ప్రభుత్వం ఇచ్చే జీతం కన్నా.... సొంత ఆదాయంపైనే మక్కువ..!

### అధికార పార్టీ నాయకులే ఈ అక్రమ నిర్మాణానికి అండదండ



**కూకట్ పల్లి, మే 29 (ప్రభాత సూర్య) :** మూసాపేట్ డివిజన్ పరిధిలోని పవర్ నగర్ లో అక్రమ భవన నిర్మాణాలకు అడ్డు అదుపులేకుండా పోయింది. పవర్ నగర్ లోని ఫ్లాట్ నెంబర్ 13 భవన నిర్మాణదారులు అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులు వేసి ఎలాంటి సెట్ బ్యాక్ వదలకుండా నిర్మిస్తున్నప్పటికీ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూసాపేట్ సర్కిల్ పలు ప్రాంతాలలో కూడా అనుమతులు లేని ఐదు అంతస్తులతో కూడిన భవనాలు, ఆపై కమర్షియల్ నిర్మిస్తున్న కూడ అధికారులు చోద్యం చూడటంలో మర్మమేమిటనేది తెలియడం లేదు. ఇలాంటి అక్రమ భవనాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే భవన యాజమానులకు సహకరిస్తున్నారని అక్రమ అంతస్తుకి లక్ష కి పైనే వసూలు చేస్తున్నారని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని తెలుస్తుంది. జిహెచ్ఎంసి చైన్ మాన్ లతో భారీగా ముడుపులు ముట్ట చెప్పుకుంటున్నారని స్థానిక ప్రజలు చెవులు కోరుకుంటున్నారు. ప్రజలు ఆన్లైన్ ట్విట్టర్ ద్వారా అధికారులకు పిర్యాదు చేసిన స్పందించకపోవడంతో నోటీసులు జారీ చేస్తామంటూ ట్విట్టర్ ద్వారా ప్రలోభాలు పలుకుతూ చేతులు దులుపుకుంటున్నారు.


**చైన్ మెన్, అవుట్ సోర్స్ లే బ్రోకర్లు అంటున్న స్థానికులు**

మున్సిపల్ కార్యాలయంలో ఒక్కో ఎరియాకు ఒక్కో చైన్ మెన్, అవుట్ సోర్స్ లని నియమించి అక్రమంగా భవనాలు నిర్మిస్తున్నటు వంటి భవనాలు, కట్టడాల గురించి అధికారులకు చేరవేసేలా చూడాలి కాని భవన యాజమానులు మచ్చిక చేసుకుంటే చాలు ఆ అక్రమ భవనాల వైపు కనీసం మచ్చుకైన దరి చేరకుండా ఉండటం సదరు చైన్ మెన్ కు అలవాటుగా మారిందని అదే అదనుగా ఇష్టానుసారం అనుమతులు లేని భవనాలు నిర్మిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అక్రమ కట్టడాల గురించి ఎన్ని సార్లు అధికారులకు పిర్యాదు చేసినప్పటికీ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతొ అక్రమ భవనాలు నిర్మిస్తున్న యజమానులు ముందుగానే అధికారులకు చేతులు తడిపినట్టుగా ప్రజలు భావిస్తున్నారు.

**ట్విట్టర్ ఫిర్యాదులను అటక ఎక్కిస్తున్న వైనం**

మూసాపేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో అక్రమ భవనాల గురించి జిహెచ్ఎంసి సమస్యల పరిష్కారం కొసం ఏర్పాటు చేసిన ట్విట్టర్ లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదు చేసిన వారు వాపోతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ట్విట్టర్ లో ఫిర్యాదులు స్వీకరించాల్సిన జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్,సిటీ ప్లానర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోగా నెలల తరబడి ఆ ఫిర్యాధులను సాగదీయడమో కాకా సమస్య పరిష్కారం అయినట్టుగా అట్టీ ఫిర్యాదుకు పరిష్కారం చూపినట్టుగా చెప్పి క్లోస్ చేయడం ఎన్నో మార్లు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విధంగా సర్కిల్ మున్సిపల్ పరిధిలో ఎన్నో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు మాత్రం అనుమతులు లేని భవనాలకు అడ్డుకట్ట వేయకపోతే మాత్రం భవిష్యత్ లో తీరని నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మాజీ మంత్రి గాదె కన్నుమూత



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు గాదె వెంకటరెడ్డి (86) అనారోగ్యంతో కన్నుమూశారు. కొద్దిరోజులుగా వృద్ధాప్య, ఇతర అనారోగ్య సమస్యలతో సతమతమవుతోన్న ఆయన శుక్రవారం హైదరాబాద్ లోని నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటరెడ్డి మృతిపట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం ప్రకటించారు. 1940 జూలై 10వ తేదీన ప్రకాశం జిల్లా ఇంకొల్లు మండలం పావులూరు గ్రామంలో జన్మించారు. లాదీ పూర్తి చేసిన ఆయన రాజకీయాల్లోకి వచ్చి.. 1967 అసెంబ్లీ ఎన్నికల్లో పర్చూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా 1978లో జనతా పార్టీ అభ్యర్థిగా రెండుసార్లు మద్దుకూరి నారాయణరావుపై పోటీ చేసి ఓటమి పాలయ్యారు.ఆ తర్వాత 1983, 1985, 1989 ఎన్నికల్లోనూ ఓటమి పాలైన ఆయన.. 1991 ఉపఎన్నికల్లో, 1994 సార్వత్రిక ఎన్నికల్లో పర్చూరు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నేదురుమల్లి జనార్ధనరెడ్డి, కోట్ల విజయభాస్కర రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు.1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఓటమి పాలయ్యారు. 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో బాపట్ల నుంచి ఎమ్మెల్యేగా గెలిచి.. వైఎస్సార్, కొణిజేటి రోశయ్య మంత్రివర్గంలో దేవాదాయశాఖ మంత్రిగా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత.. ఆయన రాజకీయాలకు దూరమయ్యారు. 2016లో కాంగ్రెస్ ను వీడి టీడీపీలో చేరిన వెంకటరెడ్డి.. 2020లో ఆ పార్టీకి కూడా రిజైన్ చేసి వైఎస్సార్సీపీలో చేరారు.



## గడ్డివాము దగ్ధం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యేవిజయసింహారెడ్డి

**మిర్యాలగూడ మే 29:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ బీఆర్ఎస్ నాయకులు చౌగాని బిక్షంగౌడ్ కు చెందిన సుమారు 2లక్షల విలువైన 15 ఎకరాల గడ్డివామును శుక్రవారం వారం అర్ధరాత్రి కొంతమంది దుండగులు ఉద్దేశపూర్వకంగా కావాలనే ధ్వంసం చేయడం దుర్మార్గ చర్య అని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు.ప్రశాంతంగా ఉన్న గ్రామ వాతావరణాన్ని చెడగొట్టేందుకు కుట్రపూరితంగా పాల్పడడం బాధాకరమన్నారు. రైతులు కష్టపడి సాగు చేసిన పశుగ్రాసాన్ని ధ్వంసం చేయడం ద్వారా భయాందోళనలు సృష్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనపై వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, వింజం శ్రీధర్, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగా రెడ్డి, కొనకంచి శేఖర్రావు, వె రామకృష్ణ, ధనావత్ శంకర్ నాయక్, కృష్ణనాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కోరారు.

## రైతులు పండించిన పంటకు మద్దతు ధరలను కల్పించాలి



**గట్టుపల్.ప్రభాత సూర్య. మే.** 29గట్టుప్పల మండల కేంద్రంలో పార్లమెంటులో రైతులు పండించిన పంటకు మద్దతు ధరలను చట్టం చేయాలని, జేతిగోస్,స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని, ఎస్కేయం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగే ఆందోళన కార్యక్రమాన్ని గట్టుపల్ మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్కేయం నాయకులు బండ శ్రీశైలం, కంపే దుర్గయ్య కందాల ముత్యం దెందే నరసింహ వల్లపు పెంటయ్య బొల్లపల్లి సత్తయ్య రాపోలు సత్తయ్య షేక్ హుస్సేన్. తదిపర్లు పాల్గొన్నారు

## కాన్రాజు గౌరవయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయం అందజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి....



**ఆలేరు మే 29 ప్రభాత సూర్య.. :**ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో కాన్రాజ్ గౌరయ్య కూతురు విజయ దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, వార్డు సభ్యులు అచ్చిని బిక్షపతి, ఎండి మస్తాన్, శివరాత్రి లక్ష్మయ్య, కొమురయ్య, గ్యాదపాక కృష్ణయ్య, ముద్దేపాక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక పినపాక నియోజకవర్గ ఇన్చార్జిగా యాకయ్య

**ఖమ్మం (ప్రభాత సూర్య ప్రతినిధి):** తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక పినపాక నియోజకవర్గం నియమించినట్లు మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బట్టు రాజేందర్ తెలిపారు. నిన్న ఖమ్మంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం వెంటనే గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ నిజమైన తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని అన్నారు.






## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఏపీఎం- ఆర్ శ్రీదేవి

**సంస్థాన్ నారాయణపురం, మే 29(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో వికాసం దివ్యాంగుల పునరావాస కేంద్రం లో శుక్రవారం రోజున 99రోజుల ప్రగతి ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎం ఆర్ శ్రీదేవి, హెడ్ కానిస్టేబుల్ రాములు హాజరై దివ్యంగులను ఉద్దేశించి మాట్లాడుతు ప్రభుత్వం కలిపిస్తున్న అన్ని రకాల పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. పునరావాస కేంద్రంలో కలిపిస్తున్న పిజియో తెరపి, స్పీచ్ తెరపి, స్పెషల్ ఏడుకేషన్ వినియోగించు కొని ఇంట్లో కూడా పిల్లకు చేపించాలని సూచించారు. అలాగే వికలాంగుల సంఘాలు ఎరుపాటు చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలి అన్నారు. ఈ కార్యక్రమం లో సిసి సుర్వి విష్ణు, నూకం కృష్ణయ్య, ఈసం సతయ్యనారాయణ, గడ్డం వెంకటయ్య మండల సమాఖ్య అధ్యక్షులు పందుల అనిత, లీలావతి, హంస, షౌల, ఐలయ్య, పందుల రాజు, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5 తరువాతే తెలంగాణకు నైరుతి రుతుపవనాలు

**హైద్రాబాద్ మే 29 :** ఈసారి నైరుతి రుతుపవనాల ఆగమనం మరింత ఆలస్యం కానుంది. జూన్ 4, 5 తేదీల్లో కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఈ మేరకు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ ముందుగా అంచనా వేసినప్పటికీ దానికి భిన్నంగా రుతుపవనాల కదలికలు ఉన్నాయి. గతేడాది మే 24న కేరళ తీరాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు అప్పటి అంచనా కంటే 8 రోజులు ముందే ప్రవేశించాయి. 2025లో మే 26న తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి.

**ఎల్నినో ప్రభావంతో**

ఈ ఏడాది వానాకాలం కొంత ఆలస్యంగా ప్రారంభం కానుంది. ప్రస్తుతం వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం జూన్ ఐదో తేదీ తర్వాతే తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకుతాయని తెలుస్తోంది. భారతదేశ దక్షిణ ప్రాంతాన్ని ఈ నెల 25న తాకుతాయని వాతావరణ శాఖ తొలుత అంచనా వేసినా ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో రుతుపవనాల కదలికల్లో వేగం అధికంగా తగ్గింది.

**శ్రీలంక వరకు వచ్చి--**

ఇప్పటి వరకు హిందూ మహాసముద్రం, బంగాళాఖాతంలో విస్తరిస్తూ వచ్చిన పవనాలు శ్రీలంక సగం వరకు వచ్చి ఆగిపోయాయి. ఈ ఏడాది వానాకాలంలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికే భారత వాతావరణ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. సాధారణంగా అయితే మే నెల చివరికల్లా తెలంగాణ రాష్ట్రాన్ని రుతుపవనాలు చేరుకోవాల్సి ఉంది. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో జూన్ 5వ తేదీ నుంచి 10వ తేదీ మధ్య రావొచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల వర్షాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

**సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు**

నైరుతి రుతుపవనాల ఆలస్యం అలా ఉండగా జూన్ నెలలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ అంచనా వేసింది. మధ్య, వాయువ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా చాలా వరకు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ్ అన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేసినందుకు రైతులు బాధపడుతున్నారు: ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైద్రాబాద్ మే 29:** కాంగ్రెస్‌కు ఓటు వేసినందుకు రైతులు బాధపడుతున్నారని బీజేపీ శాసన పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. తమ యాత్రలో వెళ్లినచోట 80 శాతం ధాన్యం కుప్పలు ఉన్నాయని, మేం వెళ్లాక కుప్పలు తరలించారని ఎద్దేవా చేశారు. నెల రోజులు ఆలస్యంగా ధాన్యం సేకరణ ప్రారంభించారని, అందుకే ఈ సమస్యలు వచ్చాయని మండిపడ్డారు. బీజేపీ రంగంలోకి దిగాకే మంత్రులు ధాన్యం సేకరణపై సమీక్ష చేశారన్నారు. పంట పండించడం కంటే... అమ్ముకోవడానికే ఇబ్బంది పడుతున్నట్లు రైతులు చెబుతున్నారని ఏలేటి తెలిపారు.

## ట్రావెల్స్ మినీ బస్సును ఢీకొట్టిన కంకర లారీ

**(ఎలాంటి ప్రాణ నష్టం లేదు)**

హైదరాబాద్: సరూర్‌నగర్ సాయిబాబా టెంపుల్ సమీపంలోని మెయిన్ రోడ్డుపై శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్ నుంచి చైతన్యపురి వైపు యూ-టర్న్ తీసుకుంటున్న ట్రావెల్స్ మినీ బస్సును వెనుక నుంచి వేగంగా వచ్చిన కంకర లోడ్ టిప్పర్ లారీ ఢీకొట్టింది. లారీ ఢీకొట్టిన తీవ్రతకు బస్సు అదుపుతప్పి ట్రాఫిక్ బాక్స్‌పైకి ఎక్కి నిలిచిపోయింది. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే బస్సు మధ్య భాగం పూర్తిగా దెబ్బతింది. సమాచారం అందుకున్న సరూర్‌నగర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం కారణంగా కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలగగా, ట్రాఫిక్ పోలీసులు జేసీబీ సహాయంతో బస్సును రోడ్డుపై నుంచి తొలగించి ట్రాఫిక్‌ను సాధారణ స్థితికి తీసుకువచ్చారు.

# వందేళ్లు జీవించి... వెయ్యేళ్లు వర్థిల్లండి





### ఉత్సవంలా పులిపాటి దంపతుల జన్మదినోత్సవం

### కేక్ కటింగ్‌లు అన్నదానాలు చీరల పంపిణీ పండ్ల పంపిణీతో ఖమ్మంలో సంబరాలు

### కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ఖమ్మం నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** ఖమ్మం నగరంలో ప్రముఖ విద్యావేత్త, సామాజిక సేవకుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ - పద్మప్రియ దంపతుల జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఖమ్మం పౌరసమితి ప్రధాన కార్యాలయం స్టేషన్ రోడ్డులోని డాక్టర్ పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలు ఉత్సవ వాతావరణాన్ని తలపించాయి. భారీ కేక్ కటింగ్‌తో పాటు నిరుపేదలకు మహా అన్నదానం, మహిళలకు చీరల పంపిణీ, రోగులు మరియు ప్రజలకు పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం అర్బన్ డీసీసీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ, ఒకే రోజు పులిపాటి ప్రసాద్ -- పద్మప్రియ దంపతుల జన్మదినోత్సవం జరగడం అరుదైన విశేషమని అన్నారు. ప్రజాసేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న ఈ దంపతులు మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకుంటూ సమాజానికి సేవలందించాలని ఆకాంక్షించారు. లక్షలాది మంది విద్యార్థులకు నర్సింగ్ విద్యను అందిస్తూ, తెలంగాణ వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరింపజేస్తున్న డాక్టర్ పులిపాటి ప్రసాద్ సేవలు ప్రశంసనీయమని దీపక్ చౌదరి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పులిపాటి దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ, నిరుపేదలకు పెద్దన్నయ్యగా, విద్యార్థులకు మార్గదర్శకులుగా, సమాజానికి సేవలందిస్తూ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు. ఖమ్మం నగరంలో జరిగిన ఈ జన్మదిన వేడుకలు ప్రజల ఆదరణతో నిజమైన ప్రజా ఉత్సవంగా నిలిచాయి.

**ఖమ్మంలో వేడుకలు ఘనంగా....**

ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చేతుల మీదగా ది.12-05-2008 న వాగ్దేవి విద్యా పురస్కారం అందుకున్న డా॥ పులిపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి ఉదయం 7 గంటలకు గొల్లగూడెం శంకర మఠం దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.. ఉదయం 8:30 గంటలకు శ్రీకృష్ణ గోశాలలో గోవులకు గోపూజ, గోగ్రాసం సమర్పణం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉదయం 8:30 గంటలకు రోగులకు పండ్ల పంపిణీ, స్టేషన్ రోడ్ లో పౌరసమితి కార్యాలయంలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమాలు జరిగాయి..11:00 నుంచి - మధ్యాహ్నం 12:30 మధ్య స్టేషన్ రోడ్, డా॥ పులిపాటి ప్రసాద్ కాంప్లెక్సో మహా అన్నదానం, పేదలకు వస్త్రదాన కార్యక్రమం, 7:00 డా॥ పులిపాటి ప్రసాద్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు సంబరంగా జరిగాయి. పేద విద్యార్థులు 11 మందికి ఉచిత విద్యా విరాళం కార్యక్రమం జరిగింది.

**అతిథుల సందడి...**

ఖమ్మం పౌర సమితి వ్యవస్థాపకులు పులిపాటి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్-పద్మప్రియ దంపతుల జన్మదిన వేడుకలు ఖమ్మం పులిపాటి కాంప్లెక్స్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం పౌర సమితి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి సీతచందర్రావు ఖమ్మం పౌర సమితి సభ్యులు హాజరైనారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. డాక్టర్ పులిపాటి ప్రసాద్ పద్మప్రియ దంపతుల జన్మదిన సందర్భంగా పులిపాటి కాంప్లెక్స్ వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు నాగడ్ల దీపక్ చౌదరి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పౌర సమితి నాయకులు గుమ్మడవెల్లి శ్రీనివాస్, పాల్వాయి వెంకటేశ్వర్లు, గోళ్ళ రాధాకృష్ణమూర్తి, మాశెట్టి వరప్రసాద్, అపోవా కృష్ణమూర్తి, కొదమూరు జగన్నాథం, కొంకిమళ్ళ మృత్యుంజయ గుప్త, సిద్ధంశెట్టి శ్రీకాంత్, బొగ్గవరపు సతీష్, కొదుమూరి భద్రయ్య, టి. సంతోష్ చక్రవర్తి, చెరుకూరి రాజీ, కందిబండ భిక్షమయ్య, ధనుంజయ, డి శ్రీనివాస్, పుల్లారావు, డోకుపర్తి సుబ్బారావు, వివి సుబ్బారావు, మాజీ కార్పొరేటర్ కూరాకుల వలరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నపూర్ణ, దామ స్వరూప, జ్యోతి, ప్రతిభ రెడ్డి, రామకృష్ణ, శ్రీకాంత్, కోసూరు ప్రసాద్, కోనేటి నారాయణ, పాలకుర్తి నాగేశ్వరరావు బాణాల లక్ష్మణ్ పాల్వంచ రామారావు పులిపాటి కళాశాల సిబ్బంది శ్రీకాంత్ నీరజ ప్రతాప్ శ్వేత సాయి శ్రీ వసంత లాల్ బీ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ

### వృత్తి వికాస కార్యక్రమంలో శిక్షకులుగా ఐఐటీ, ఐఐఎస్సీ, బార్క్ నిపుణులు

**పటాన్చెరు, మే 29,ప్రభాత సూర్య :** సహజంగా భౌతికశాస్త్రం అంట విద్యార్థులకు కొంచెం సంకోచం ఉంటుంది. ఆ భావనను పూర్తిగా మార్చివేసి, విద్యార్థుల మక్కువను చూరగొనే పాఠ్యాంశంగా దానిని మలచాలని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సంకల్పించింది. దానికోసం, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని, భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమాన్ని (ఆర్పీడీపీ) జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేట్ (ఐపీఏ) సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. భావనాత్మక అవగాహనను ప్రయోగాత్మక అభ్యాసం, సమకాలీన బోధనా పద్ధతులతో అనుసంధానించడం ద్వారా పాఠశాల, యూజీ స్థాయిలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేయడానికి దీనిని రూపొందించారు. తరగతి గదులలో శాస్త్రీయ జిజ్ఞాస, చురుకైన అభ్యాసం, భావనా స్పష్టత, ప్రత్యక్ష ప్రయోగాలను ప్రోత్సహించే వినూత్న బోధనా పద్ధతుల కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చడమే ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రముఖ సంస్థల నుంచి విశిష్ట విద్యావేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులను ఒకచోట చేర్చి, ఇందులో పాల్గొనే వారికి భౌతికశాస్త్రంలోని అధునాతన భావనలు, ఆధునిక విద్యా సాధనాలు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులు, అనుకరణలు, ఐసీటీ ఆధారిత బోధన, విద్యార్థి మూల్యాంకన వ్యూహాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తారు. గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు చెందిన అధ్యాపక బృందం బోధనా పద్ధతులు, అభ్యాసన సిద్ధాంతాలపై ప్రత్యేక సెషన్లను




కూడా నిర్వహించి, ఈ కార్యక్రమాన్ని లక్ష్యాన్ని మరింత సుసంపన్నం చేయనుంది. ఈ మూడు రోజుల కార్యక్రమంలో విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అయస్కాంతత్వం, అణు వికిరణం, ప్రయోగాత్మక ప్రదర్శనలు, స్వయంగా తయారు చేసుకునే భౌతిక శాస్త్ర కిట్లు, తరగతి గది బోధనా పద్ధతులు, అభ్యసన మూల్యాంకన పద్ధతులు వంటి అంశాలు ఉంటాయి. ఈ శిక్షణా కార్యక్రమంలో గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంత రామకృష్ణ; విశిష్ట విజిటింగ్ ఆచార్యుడు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా; ఐఐటీ మద్రాసు ఆచార్యుడు ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్; బెంగళూరులోని ఐఐఎస్సీకి చెందిన ప్రొఫెసర్ విబోర్ సింగ్ వంటి నిపుణులు పాల్గొంటారు. అలాగే గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ జి.రవి కుమార్; బాబా అణు శక్తి సంస్థ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు; మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ఆచార్యులు ప్రొఫెసర్ వనజ, ముంబైలోని టాటా ప్రాథమిక పరిశోధనా సంస్థ, హోమీ భాభా విద్యా సంస్థకు చెందిన ప్రొఫెసర్ దీపాచారి తదితరులు పాల్గొని, సదస్యులకు తగిన మార్గదర్శనం చేయనున్నారు. ఈ కార్యక్రమం పాఠశాల స్థాయి భౌతిక శాస్త్రం, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల కోసం ఉద్దేశించారు. భౌతికశాస్త్ర విద్యలో ఉత్తమ పద్ధతులు, వినూత్న విధానాలను పంచుకోవడానికి ఒక సహకార వేదికను సృష్టించడం దీని లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, ఇతరత్రా వివరాల కోసం కార్యక్రమ సమ్వనకర్తలు షామాబీ (77802 74121) లేదా గోపీకృష్ణ (87120 18815) లను సంప్రదించవచ్చు.

## ఎడిటోరియల్

భారత రాజకీయాల్లో యువత ప్రవేశించాలి. నేతల అక్రమాలను ప్రశ్నించాలి. అక్రమాలను నిలదీయాలి. అక్రమార్కులను ఎండగట్టాలి. పాచిపోయిన విధానాలను తూర్పరా పట్టాలి. ఈ దేశానికి ఏది అవసరమో దానిని ఎజెండగా ముందుకు తీసుకుని రావాలి. కానీ యువత ఎందుకనో అచేతనంగా ఉంటోంది. ఓటు వేయడానికే బద్ధకిస్తోంది. జెన్ జి అంటూ వార్తలు వస్తున్నా..గట్టిగా నిలబడి రాజకీయ అవినీతిని నిలదీయడం లేదు. రాజకీయ అక్రమాలను నిలదీయడం లేదు. కానీ కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో ఆన్‌లైన్ వేదికగా పుట్టుకు వచ్చిన ఓ పార్టీకి కోట్లల్లో లైక్‌లు కొడుతూ..వస్తున్నారు. నిజంగానే ఈ పార్టీ పెట్టిన వారు..దీని లక్ష్యం గురించి ఆలోచిస్తే..అసలు విషయం బయటపడుతుంది. పక్కాగా కాంగ్రెస్, ఆప్ పార్టీల ఎజెండాతో ఇది అవతరించింది. ఇందులో ప్రధాన ఎజెండాలో ఉన్న ఐదు హామీలు కాంగ్రెస్, ఆప్‌లవే అని చెప్పాలి. ఈ రెండు పార్టీల సూత్రధారులుగా అభిజిత్ అన్న వ్యక్తి అమెరికా నుంచి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రకటించిన ఈ పార్టీ కేవలం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత యువతను బొద్దింకలతో, పరాన్నజీవులతో పోల్చడం వల్లే జెన్‌జీ గొంతెత్తిందని ప్రచారం చేస్తున్నారు. అయితే ఇక్కడ జస్టిస్ సూర్యకాంత ఏ సమయంలో ఎవరిని ఉద్దేశించి, ఎందుకు బొద్దింకులు, పరాన్న జీవులు అన్నాడో తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లుగా బొద్దింకల పార్టీ అంటూ ప్రకటించడం, దానికి గొర్రెల్లాగా మద్దతు తెలపడం దారుణం. ఇది ఓ రకంగా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. కొందరు ఫేక్ సర్టిఫికెట్లతో లాయర్లుగా, ఆర్టిఐ కార్యకర్తల్లాగా సమాజం మీద పడి పోతున్నారన్న సందర్భంగా జస్టిస్ట్ సూర్యకాంత బొద్దింకలు పదాన్ని వాడారు. నిజంగానే జెన్‌జీ పోరాటం చేయాల్సిన సామాజిక రుగ్మతలు ఉన్నాయి. పాలకుల దుష్ట పన్నాగాలను దునుమాడాలి. మన విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నందుకు గొంతెత్తాలి. మన వైద్యారోగ్య రంగాన్ని ప్రైవేటుకు తాకట్టు పెట్టినందుకు నిలదీయాలి. స్వాతంత్రోద్యమ కాలంలోనూ, ఆ తరవాత కూడా యువత దేశంలో కీలక భూమిక పోషించింది. అసోంలో విదేశీ చొరబాట్లకు వ్యతిరేకంగా అస్సాగణపరిషత్ చేసిన పోరాటం అనన్యసామాన్యం. ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. తెలంగాణ తొలిదశ, మలిదశలోనూ యువతే కీలక భూమిక పోషించింది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి కేవలం కాంగ్రెస్, ఆప్ గేమ్ ప్లాన్‌లో యువత పడిపోవడం దౌర్భాగ్యం. నిజానికి చట్టసభల్లో అటు పార్లమెంటులోనూ,ఇటు అసెంబ్లీల్లోనూ కొన్ని కుటుంబాలే ఏళ్లుగా పట్టుకుని వేళ్లాడుతున్నాయి. ఆప్ చరిత్ర ఎవరికీ తెలియనిది కాదు. అన్నా హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని హైజాక్ చేసుకుని వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయారు. ప్రజల్లో కల్పించిన ఆశలను వమ్ముచేశారు. అన్నా హజరానేనే మోసం చేసి మనముందు ఇప్పుడు నిలబడ్డాడు. ఇకపోతే గబ్బిలాల్లాగా చట్టసభల్లో తరతరాలుగా కొందరే పట్టుకుని వేలాడుతున్నారు. ఒకే కుటుంబం

## కాంగ్రెస్, ఆప్ ఎజెండాతో కాక్రోచ్ పార్టీ

నుంచి కొందరే పార్లమెంట్ లేదా, అసెంబ్లీల్లో ఉంటున్నారు. పార్లమెంటులో సోనియా, రాహుల్, ప్రియాంక ఉన్నారు. ఒకే కుటుంబం నుంచి వీరు ముగ్గురూ ఎందుకు ఉండాలి. అమిత్ షా కొడుకు ఏం అర్హత ఉందని బిసిసి అధ్యక్షుడయ్యారు. ఇలాంటివి ప్రశ్నించాలి. చంద్రబాబు కుటుంబంలో చంద్రబాబు, లోకేశ్, బాలకృష్ణ, శ్రీభరత్, పురందేశ్వరిలు మాత్రమే ఎందుకు ఉండాలి. తెలంగాణలో వెంకటస్వామి ఇద్దరు కొడుకులు వివేక్, వినోద్‌లు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వివేక కొడుకు వంశీ ఎంపిగా ఉన్నారు. వీరంతా ఎస్సీ రిజర్వ్ కేటగిరీలో ఎంపికయ్యారు. మల్లు భట్టివిక్రమార్క బ్రదర్స్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన భార్య పద్మవతిలు కూడా ఒకే ఇంటినుంచి ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వీరే నాయకులా..ఇక వేరే వారు లేరా. తెలంగాణ ఉద్యమంలో యువత బలిదానాలు చేస్తే...కెసిఆర్, ఆయన కొడుకు, కూతురు, అల్లుడు, ఇంకా కొందరు బంధువులు తెలంగాణను భ్రష్టు పట్టించి దోచుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లుగా ఉన్నాయి. జెన్‌జీ అని చెప్పకుంటున్న యువత వీటిని నిలదీయాలి. కొందరే ఎల్లకాలం ప్రజాప్రతినిధులుగా ఎందుకు ఉండాలో అడగాలి. ప్రస్తుత డిజిటల్ యుగంలో రాజకీయాలను విశ్లేషించే విధానం పూర్తిగా మారిపోయింది. గతంలో తీవ్రమైన చర్చలు, వీధిపోరాటాల ద్వారా సాగిన రాజకీయ నిరసన నేడు సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతున్నది. మీమ్స్, పొలిటికల్ సెటైర్ల రూపంలో సాగుతున్నది. ఈ క్రమంలో జెన్–జీ యువత సృష్టించిన సరికొత్త వ్యంగ్యాస్త్రమే 'కాక్రోచ్ జనతా పార్టీ'. ఇది నిజమైన రాజకీయ పార్టీ కాకపోయినా ప్రస్తుత రాజకీయ వ్యవస్థలోని లోపాలను, నాయకుల అవకాశవాదాన్ని ఎండగట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. అయితే ముందే చెప్పినట్లు దీని ఎజెండా కేవలం కాంగ్రెస్, ఆప్ ఎజెండగా నిలవడమే పెద్ద లోపభూయిష్టంగా ఉంది. అసలు సమస్యలు వదిలి రిటైర్డ్ జడ్జిలని ఎంపిలుగా తీసుకో, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను నిలదీస్తాం వంటివన్నీ కాంగ్రెస్ ఎజెండా. సుమారు 145 కోట్ల ఈ దేశ జనాభాలో 65శాతానికి పైగా జనాభా 35ఏండ్ల లోపు ఉన్నవారే. అంటే ప్రపంచంలోనే అత్యధిక యువతను కలిగిన దేశమిది. ఈ దేశ భవిష్యత్తును నిర్ణయించాల్సింది వీరే. వీరే ముందుండి నడపాల్సిన అసవరం ఉంది. అపారమైన శక్తి కలిగిన ఈ దేశ యువతను తప్పుదోవ పట్టించేలా అభిజీత్ దీప్కే సామాజిక మాధ్యమాల వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటుకు ముందుకు రావడం, యువతను ఆకట్టుకోవడం చేశాడు.

**ఆకాశంలో స్వాతి నక్షత్రం వెలిగే రోజు, ఆ పావన నక్షత్రపు స్పర్శతో భూమిపై పడే వర్షపు చినుకు అది సాధారణమైన నీటి బిందువు కాదు. ఆ చినుకు సముద్రంలోని శుక్తిలో పడితే ముత్యంగా మారుతుందని మన పూర్వీకులు చెప్పారు. ఆ ఒక్క చినుకులో ఎంత సంభావ్యత దాగి ఉందో అదే విధంగా, ఒక సున్నితమైన హృదయంలో ఎంత విలువైన మానవత్వం నిక్షిప్తమై ఉంటుందో, ఇప్పటి ఆధునిక సమాజం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.**



## రాయిలాంటి మనసులు కాదు... ముత్యాల్లాంటి హృదయాలు కావాలి!

సున్నితత్వం బలహీనత అని ముద్ర వేయడం ఈ కాలంలో అతి సులభమైన పని అయిపోయింది. ఒకరు కన్నీళ్ళు పెట్టుకుంటే బలహీనుడు అనీ, మరొకరు ఇతరుల బాధకు మనసు ద్రవించిపోతే అతిగా ఆలోచిస్తున్నావు అనీ, ఇంకెవరైనా సమాజంలోని అన్యాయానికి గళమెత్తితే అతి సెన్సిటివ్ అని కొట్టిపారేయడం మనకు అలవాటైపోయింది. కానీ ఈ ఆధునిక అభిప్రాయం ఎంత తప్పో, ఎంత ప్రమాదకరమో లోతుగా ఆలోచిద్దాం.స్వాతి నక్షత్రం భారతీయ జ్యోతిష్యంలో అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. ఆ నక్షత్రపు ప్రభావంలో పడే వర్షపు చినుకు వేర్వేరు చోట్ల వేర్వేరు రూపాలు తీసుకుంటుందని ఒక పురాతన విశ్వాసం ఉంది. అది శుక్తిలో పడితే ముత్యమవుతుంది, వెదురు కణుపులో పడితే వెదురు పాలవుతుంది, పాము పడగపై పడితే విషమవుతుంది కానీ ఆ చినుకు మాత్రం అన్నిచోట్లా ఒకే విధంగా, నిర్మలంగా, సున్నితంగా పడుతుంది. తన స్వచ్ఛతను మార్చుకోదు.ఈ తత్వమే సున్నితత్వానికి నిలువెత్తు అద్దం పడుతుంది. సున్నితమైన హృదయం ఎక్కడ ఉన్నా అదే మాదిరి స్పందిస్తుంది ఇతరుల సంతోషానికి వెలిగిపోతుంది, ఇతరుల బాధకు కరిగిపోతుంది. పరిసరాల కఠినత్వం ఎలా ఉన్నా తన అంతర్గత నైతికతను కోల్పోదు. ఇది బలహీనత కాదు, ఇది మానవజాతికి దక్కిన ఒక సహజ మానవ సంపద.లోకాన్ని మార్చిన మహనీయులందరూ అసాధారణ సున్నితత్వం కలిగినవారే అనేది చరిత్ర నిరూపించిన సత్యం. మహాత్మా గాంధీజీ ఒక రైలు పెట్టె నుండి నెట్టివేతకు గురైనప్పుడు ఆ అవమానాన్ని వ్యక్తిగతంగా మాత్రమే తీసుకోలేదు. ఒక కోటి మంది నల్లవారు, ఒక వందకోట్ల భారతీయులు అనుభవిస్తున్న అవమానం అది అని ఆయన హృదయం తీవ్రంగా స్పందించింది. ఆ సున్నితత్వమే ఆ తర్వాత కాలంలో సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన సత్యాగ్రహానికి అసలైన బీజమైంది.స్వాతంత్ర్య సమరంలో తన ప్రాణాలను అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అడవి తల్లి ఏడుపును, గిరిజన తల్లుల ఆవేదనను తన హృదయంలో అనుభవించాడు. ఆ సున్నితత్వం బలహీనత అయి ఉంటే అతడు రాజమహేంద్రవరంలో పుట్టి, ఏదో ఒక సురక్షితమైన జీవితం గడిపేవాడు. కానీ ఆ మనసు ఇతరుల బాధకు కరిగిపోయే ఆ మహోన్నత మనసు అతణ్ణి అడవులకు నడిపించింది, మన్యం విప్లవ జ్వాలగా చరిత్ర పుటల్లో నిలబెట్టింది.సున్నితత్వం అంటే మరొకరి ఆనందంలో పాలు పంచుకోగలగడం, మరొకరి దుఃఖంలో నిజంగా బాధపడగలగడం, అన్యాయం జరుగుతున్నప్పుడు మనసు తల్లడిల్లడం ఇవన్నీ కలిసిన ఒక గొప్ప మానవ లక్షణం.


ఇది కేవలం తాత్కాలిక భావోద్వేగం మాత్రమే కాదు, ఇది ఒక నైతిక మేల్కొలుపు కూడా. మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మరింత మెరుగ్గా మార్చాలనే తపనకు ఇదే మూలాధారం.

మన తెలుగు సాహిత్యంలో ఇందుకు అద్భుతమైన ఉదాహరణలు కనిపిస్తాయి. శ్రీకృష్ణదేవరాయలు "అముక్తమాల్యద" రాస్తూ, గోదాదేవి ప్రేమ వేదనను ఎంత లోతుగా అనుభవించాడో తెలుసు? ఆ కవిత్వంలో నిండిన సున్నితత్వం ఆయన్ను కేవలం ఒక సామ్రాజ్య చక్రవర్తిగానే కాకుండా, కాలం దాటి నిలిచిన మహాకవిగా నిలబెట్టింది. పోతన రాసిన భాగవతం "పలికెడిది భాగవతమట, పలికించెడి వాడు రామభద్రుండట" అనే ఆ వాక్యంలో ఎంత వినమ్రత, ఎంత సున్నితత్వం ఉందో చూడండి. అది పోతన బలహీనత కాదు, అది ఆయన ఆత్మ శక్తి.ఈనాటి కార్పొరేట్, పోటీ ప్రపంచంలో కఠినంగా ఉండు, లేకుంటే చిత్తుగా మారతావు అనే నినాదం బాగా ప్రచారమైంది. సెన్సిటివ్ అయిపోకు , ఎక్కువగా ఆలోచించకు,మనసు రాయిలా ఉంచుకో ఇవి మనం మన పిల్లలకు, యువతకు రోజువారీగా నేర్పుతున్న తప్పుడు పాఠాలు. ఇవి నేర్చుకున్న వారు తమ మనసులో ఉన్న సహజ సున్నితత్వాన్ని ఒక పెద్ద లోపంగా భావించి, దాన్ని లోపలే అణచివేసి దాచుకోవడానికి ప్రయత్నిస్తారు. ఇది సమాజానికి ఒక మహా విషాదం.ఒక వైద్యుడు రోగి బాధకు స్పందించకుంటే మంచి వైద్యుడు అవుతాడా? ఒక ఉపాధ్యాయుడు విద్యార్థుల అవగాహన లేమికి మనసు పడకుంటే మంచి గురువు అవుతాడా? ఒక న్యాయమూర్తి పేద నిర్దోషి బాధను హృదయంలో అనుభవించకుంటే నిజమైన న్యాయం ఇవ్వగలడా? ఏ రంగంలో చూసినా మానవీయ సున్నితత్వం లేకుండా నిజమైన శ్రేష్ఠత, నైపుణ్యం సాధ్యపడవు.

సున్నితత్వం మరియు బలం పరస్పర వ్యతిరేకాలు కాదు. వాటి మధ్య వైరుధ్యమే లేదు. నిజానికి, సున్నితత్వం ఉన్నవారే నిజమైన ధైర్యం చూపగలుగుతారు. ఎందుకంటే ఇతరుల బాధను తమ సొంత బాధగా అనుభవించేవారే, ఆ బాధకు వ్యతిరేకంగా, అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడటానికి సమాజంలో అందరికంటే ముందుగా ముందుకు వస్తారు.స్వాతి వర్షపు చినుకు చాలా సున్నితంగా పడుతుంది. కానీ ఆ చినుకే కాలక్రమేణా కఠినమైన రాతిని కోసి నీటి సెలయేరుగా తయారవుతుంది. చినుకు చినుకు కలిసి మహా నది అవుతుంది, నదులు కలిసి సముద్రమవుతాయి. సున్నితత్వం అలాంటిదే అది ప్రారంభంలో చాలా చిన్నదిగా, సుకుమారంగా కావచ్చు, కానీ దాని సామాజిక శక్తి అపారమైనది, తిరుగులేనిది.ఒక తల్లి తన పసికందు చిన్న ఏడుపుకు తక్షణం నిద్ర నుండి మేల్కొంటుంది. ఆ తల్లి బలహీనురాలా? ఒక మిత్రుడు తన స్నేహితుని కష్టానికి రాత్రంతా మేల్కొని సహాయపడతాడు. అతడు అసమర్థుడా? ఒక రచయిత్రి సమాజంలో అణగారిన స్త్రీల కష్టాలు చదివి కన్నీళ్ళతో కలం పట్టుకుంటుంది ఆమె బలహీనురాలా? కచ్చితంగా కాదు! వీళ్ళందరూ ఈ కఠిన ప్రపంచాన్ని నిరంతరం మెరుగుపరిచే శక్తులు.ముత్యం ఏ పరిస్థితుల్లో పుడుతుందో తెలుసా? శుక్తిలోకి ఒక ఇసుక రేణువు చొరబడినప్పుడు అది శుక్తికి ఎంతో కష్టమనిపిస్తుంది, అది ఒక నిరంతర వేదన. ఆ వేదనకు స్పందిస్తూ శుక్తి తన అంతరంగ స్రావాలతో ఆ ఇసుక రేణువుని చుట్టుకుంటుంది, పొరపొరలుగా అల్లుతుంది. అలా వేదనను స్వీకరించి, దానిని రూపాంతరం చేసే ఆ అద్భుతమైన ప్రక్రియలోనే ఒక అందమైన ముత్యం పుడుతుంది.అదే విధంగా, సున్నితమైన హృదయాలు జీవితంలోని కష్టాలను, ఇతరుల బాధలను లోపలికి తీసుకొని వాటిని అనుభవించి ఆ అనుభవం నుండి అద్భుతమైన కళను, సాహిత్యాన్ని, సామాజిక మార్పును, న్యాయాన్ని సృష్టిస్తాయి. ఈ ప్రపంచంలో మనం చూసే ప్రతి గొప్ప సాహిత్య రచన, ప్రతి అద్భుతమైన సంగీత స్వరం, ప్రతి విప్లవాత్మక సామాజిక మార్పు ఒక సున్నితమైన హృదయం యొక్క లోతైన బాధ మరియు నిర్మలమైన ప్రేమ నుండే పుట్టాయి.ఇప్పుడు మనందరిపై ఒక ముఖ్యమైన సామాజిక బాధ్యత ఉంది. మన పిల్లలకు మనసు రాయిలా ఉంచుకో అని నేర్పడం వెంటనే మానాలి. బదులుగా నీ మనసు ఇతరుల కొరకు స్పందిస్తుంది అంటే నీలో మానవత్వం సజీవంగా ఉంది అది నీ అసలైన బలం అని గర్వంగా చెప్పాలి. తమ సున్నితత్వాన్ని లోపంగా భావించి దాచుకుంటున్న నేటి యువతకు నీ భావాలు నీ బలహీనత కాదు, అది సమాజంలో నీకున్న ప్రత్యేకత అని ధైర్యం చెప్పాలి.ఒక సున్నితమైన మనిషి ఉన్న ఇల్లు అది నిజమైన స్వర్గం. అక్కడ మాటలకు మనసు ఉంటుంది, నవ్వులకు నిజమైన ప్రేమ ఉంటుంది, కన్నీళ్ళకు తగిన గౌరవం ఉంటుంది. సున్నితత్వం ఉన్న సమాజం అది నిజమైన నాగరిక సమాజం. అక్కడ బలహీనులకు రక్షణ ఉంటుంది, అన్యాయానికి వ్యతిరేకత ఉంటుంది, మానవత్వానికి సింహాసనం ఉంటుంది.స్వాతి ముత్యపు జల్లులు ఈ భూమిపై పడినప్పుడు, అవి తమ సున్నితత్వాన్ని ఎప్పుడూ వదలుకోవు. అదే సున్నితత్వంతో శుక్తిలో చేరి అమూల్యమైన ముత్యంగా మారతాయి. మీరూ అలాంటి వారే మీలోని సున్నితత్వాన్ని బలహీనతగా భావించి ఎప్పుడూ కుంగిపోవద్దు. మీ హృదయం ఇతరుల కొరకు స్పందిస్తే, మీ కళ్ళు కరిగి చెమ్మగిల్లితే, మీ మనసు ఇతరుల బాధకు కరిగిపోతే ఇది మీలో ఉన్న మానవత్వం యొక్క స్వచ్ఛమైన గొంతు అని గ్రహించండి.ఆ అంతర్గత గొంతుని అణచివేయకండి. ఆ సున్నితత్వాన్ని ప్రాణంలా కాపాడుకోండి. ఎందుకంటే ఈ ప్రపంచానికి రాళ్ళలాంటి కఠినమైన మనుషులు అక్కర్లేదు ముత్యాల్లాంటి సున్నితమైన హృదయాలు కావాలి. స్వాతి చినుకులా స్వచ్ఛంగా, నిర్మలంగా, ప్రేమగా ఈ భూమిపై పడి, ఎక్కడ పడినా ముత్యంలా మెరవగలిగే సున్నితమైన మానవ హృదయాలే ఈ సమాజాన్ని అందంగా, నివాసయోగ్యంగా, మానవీయంగా మారుస్తాయి.సున్నితత్వం బలహీనత కాదు అది ఒక గొప్ప మానవ విలువ. అది ప్రకృతి ఇచ్చిన ఒక వరం. అది మీ అసలైన గొప్పతనం.స్వాతి చినుకు వలె నిర్మలంగా, ముత్యమువలె విలువగా మీ సున్నితమైన హృదయం ఈ సృష్టికి సరికొత్త వెలుగు చూపాలి.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169




## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**రాజన్న సిరిసిల్ల:** ధాన్యం సేకరణ ప్రక్రియలో నిమగ్నమైన అధికారులు అప్రమత్తంగా ఉండి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని,ధాన్యం తరలింపు,ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీలో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం,వాహనాల ద్వారా ధాన్యం తరలింపు,హ మాలీల సంఖ్య పెంచి అన్ లోడింగ్ చేయడం,ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఆర్డీఓలు,పౌర సరఫరాలు,వ్యవసాయ, సహకార శాఖ,గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా,మెప్మా, మార్కెటింగ్,మార్క్ ఫెడ్,కార్మిక శాఖ అధికారులు,అన్ని మండలాల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఏపీఎం లు, ప్యాక్స్ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల నుండి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని,వాహనాలు సమకూర్చకపోతే సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, హమాలీల సంఖ్యను డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని ఆదేశించారు. ఏపీఎం లు ప్రత్యేకంగా దీనిపై దృష్టి సారించి తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద ఉన్న పరిస్థితులను పర్యవేక్షణ చేయడానికి కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని,క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.



# ఆదిత్యరాయ్‌తో డేటింగ్‌లో సుతారియా




బాలీవుడ్ లో ఇప్పుడు సినిమాల కంటే స్టార్ల వ్యక్తిగత జీవితాల చుట్టూనే ఎక్కువగా వార్తలు నడుస్తున్నాయి. మరీ ముఖ్యంగా హీరోహీరోయిన్ల డేటింగ్‌కు సంబంధించి, ఏ చిన్న టాపిక్ వచ్చినా.. అది సెన్సేషన్‌గా మారుతోంది. గతంలో ఇలాంటి డేటింగ్ వ్యవహారాల అనంతరం సెలబ్రిటీలు కొందరు మ్యారేజ్ చేసుకున్న వారు కూడా ఉన్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఇలాంటి విషయాలు కామన్‌గా మారిపోరాయి. ఇప్పడీ కామన్ పాయింట్‌లోకి మరో కొత్త జంట వచ్చి చేరారు. 'ఆషికీ2', 'ఓకే జాను' చిత్రాల ఫేమ్ ఆదిత్య రాయ్ కపూర్.. 'తడప్', 'హీరోపంతి 2' ఫేమ్ తారా సుతారియా డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియా సర్కిల్స్‌లో వార్తలు సెన్సేషన్‌గా మారాయి. బాలీవుడ్‌లోని ప్రధాన మీడియా సంస్థలు వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని అధికారికంగా ధృవీకరించడంతో.. సోషల్ మీడియాలో వారిద్దరి గురించే డిస్కషన్ నడుస్తోంది. ఇటీవల జరిగిన పలు సినీ వేడుకలు, ప్రైవేట్ పార్టీల్లో వీరిద్దరూ జంటగా కనిపించడంతో అభిమానులకు ముందే అనుమానం వచ్చింది. కొన్నిరోజులుగా వీరి రిలేషన్‌పై వార్తలైతే వినిపిస్తున్నాయి కానీ, అధికారికంగా ఎక్కడా రివీల్ కాలేదు. ఇప్పుడు ప్రధాన మీడియా సంస్థలే కన్ఫర్మ్ చేయడంతో.. ఇద్దరి మధ్య రిలేషన్ నిజమే అనేలా ఫ్యాన్స్ కూడా ఫిక్స్ అవుతున్నారు. ఇద్దరు నటులు తమ వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచినప్పటికీ, వరుసగా జంటగా కనిపిస్తుండటం మాత్రం వారి మధ్య ఏదో ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. 2026 ప్రారంభంలో ముంబైలో తారా సుతారియా తన కొత్త ఇంటికి మారిన సమయంలోనూ ఈ జోడీ సందడి చేయడం విశేషం. సోషల్ మీడియాలో నెటిజన్లు వీరిని 'పవర్ కపుల్' అంటుంటే.. వీరి క్లాసిక్, సైలెంట్ పర్సనాలిటీలు ఒకరికొకరు పర్ఫెక్ట్‌గా సెట్ అవుతాయని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ చేతినిండా అవకాశాలతో బిజీ బిజీగా ఉన్నారు.

### చరణ్.. మరో పాన్ ఇండియా

# సినిమాతో పోటీ?

రామ్ చరణ్ 'పెద్ది' చిత్రానికి కష్టాలు మామూలుగా లేవు. తొలుత మార్చిలో రిలీజ్ అన్నారు. పని ఇంకా పూర్తవ్వకపోయేసరికి ఏప్రిల్ చివరలో కచ్చితంగా విడుదల చేస్తాం అని మాటిచ్చారు. తీరా ఈసారి కూడా మాట తప్పి జూన్‌లో థియేటర్లలోకి వస్తామని అధికారికంగా ప్రకటించారు. ఈసారి తేదీ వెల్లడించనప్పటికీ బయట రూమర్స్ మాత్రం వినిపిస్తున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో వినిపిస్తున్న ప్రకారం.. 'పెద్ది' మూవీని జూన్ 4న థియేటర్లలోకి తీసుకురావాలని అనుకుంటున్నారట. ఈ తేదీ దాదాపుగా ఖరారు అయినప్పటికీ పనులన్నీ ఓ కొలిక్కి వచ్చిన తర్వాత దీనిని అధికారికంగా ప్రకటిస్తారని తెలుస్తోంది. అయితే ఈ డేట్‌కి వస్తామని ఇప్పటికే యష్ 'టాక్సిక్' సినిమా ఖర్చీఫ్ వేసుకుంది. మరి 'పెద్ది' కూడా అదే తేదీకి వస్తే రెండు పాన్ ఇండియా చిత్రాల మధ్య పోటీ నెలకొంటుంది. అప్పుడు ఇద్దరిలో పైచేయి ఎవరిది అవుతుందో చూడాలి? స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్న 'పెద్ది'లో చరణ్.. క్రికెట్, కుస్తీ క్రీడాకారుడిగా కనిపించబోతున్నాడు. జాన్వీ కపూర్ హీరోయిన్ కాగా కన్నడ హీరో శివరాజ్ కుమార్ కీలక పాత్ర చేస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతమందిస్తున్నాడు. బుచ్చిబాబు దర్శకుడు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడేసరికి చాలామంది దీనిపై మెల్లగా ఆసక్తి తగ్గుతోంది. ఒకవేళ మూడోసారి కూడా వాయిదా పడితే గనుక మరింత డ్యామేజీ కావడం గ్యారంటీ. మరి టీమ్ ఈసారి ఏం చేస్తుందో చూడాలి?





# ధనుష్ సినిమాలు.. చాలా డిఫరెంట్ రిజల్ట్స్



ఇంట గెలిచి రచ్చ గెలవాలి అనే సామెత మనం చాలా సందర్భాల్లో వింటూనే ఉంటాయి. సినిమా ఇండస్ట్రీకి ఈ సామెతని అన్వయించుకుంటే.. సొంత భాషల్లో హిట్స్ కొట్టిన అల్లు అర్జున్, ప్రభాస్ లాంటి హీరోలు ఇప్పుడు పాన్ ఇండియాలోనూ సెన్సేషన్ సృష్టిస్తున్నాయి. కానీ తమిళ హీరో ధనుష్ పరిస్థితి మాత్రం కాస్త చిత్రంగా అనిపిస్తుంది. రీసెంట్ టైంలో వచ్చిన ఇతడి సినిమాలు, వాటి ఫలితాలే ఇందుకు ఉదాహరణ. ఇంతకీ ఏంటి విషయం?ధనుష్ పేరు చెప్పగానే ఆల్‌రౌండర్ అనే పదమే గుర్తొస్తుంది. ఎందుకంటే హీరోగా దర్శకుడిగా నిర్మాతగా విభిన్న బాధ్యతల్ని ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసేస్తాడు. మధ్య పాటల రాసేస్తుంటాడు. కుదిరితే పాడేస్తుంటాడు కూడా. వీటి విషయంలో ఇతడిని వంక పెట్టడానికి ఏం లేదు. అయితే గత కొన్నేళ్ల నుంచి ఇతడి మూవీస్ చూస్తే మాత్రం పరభాషలో చేసినవన్నీ హిట్ అవుతున్నాయి. సొంత భాషలో చేసినవి మాత్రం అక్కడివరకే పరిమితమవుతున్నట్లు కనిపిస్తుంది.గత కొన్నేళ్లలో తమిళంలో వరస సినిమాలు చేస్తున్న ధనుష్.. అణిచివేత గురయ్యే తరహా పాత్రల్లో కనిపిస్తూ వస్తున్నాడు. దీంతో తమిళ ప్రేక్షకులకే ధనుష్ మూవీస్‌పై మొనాటనీ వచ్చేసింది. వేరే దర్శకులు తీస్తున్నా ధనుషే సొంత డైరెక్షన్ చేస్తున్నా కాన్సెప్ట్ దాదాపు ఇదే ఉంటోంది. ఈ తరహా చిత్రాలు తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ పెద్దగా ఆడట్లేదు. గత రెండేళ్లలో రిలీజైన రాయన్, ఇడ్లీ కొట్టు తరహా చిత్రాలతో పాటు గత వీకెండ్ రిలీజైన 'కర' మూవీలో ఇదే తరహా కాన్సెప్ట్ ఉండటం మైనస్ అవుతోంది. ఇవన్నీ తమిళంలో ఓ మాదిరిగా ఆడుతుంటే మిగతా చోట్ల మాత్రం దారుణంగా ఫ్లాప్ అవుతున్నాయి.

# పవర్‌ఫుల్ ఫైట్‌లో...

వెంకటేశ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఆదర్శ కుటుంబం'. 'హౌస్ నెం: 47 (ఏకే 47)' అనేది ఉపశీర్షిక. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో 'కేజీఎఫ్, హిట్ 3, తెలుసు కదా' చిత్రాల ఫేమ్ శ్రీనిధీ శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించి ఓ హై ఓల్టేజ్ క్లైమాక్స్ యాక్షన్ ఎపిసోడ్‌ని హైదరాబాద్‌లో పూర్తి చేశారట మేకర్స్.ఫైట్ మాస్టర్ కెవిన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ పోరాట సన్నివేశం తెరకెక్కించారట. వెంకటేశ్‌పై చిత్రీకరించిన ఈ పవర్‌ఫుల్ ఫైట్ మూవీ క్లైమాక్స్‌లో వస్తుందని సమాచారం. కుటుంబ కథా చిత్రంగా రూపొందుతోన్న 'ఆదర్శ కుటుంబం'లో మధ్యతరగతి వ్యక్తి పాత్రలో నటిస్తున్నారు వెంకటేశ్. వినోదం, భావోద్వేగాల కలయికలో రూపొందుతోన్న ఈ సినిమా ఈ ఏడాదే రిలీజ్ కానుంది.



# మృణాల్, మానస.. ఇప్పుడు హాట్ హీరోయిన్?

రామ్ చరణ్ 'పెద్ది' సినిమాకు మామూలు కష్టాలు లేవు. మార్చి, ఏప్రిల్‌లో రిలీజ్ అనుకుంటే రెండుసార్లు వాయిదా పడింది. జూన్‌లో కచ్చితంగా వస్తుందని నిర్మాత ప్రకటించారు కానీ తేదీ ఎప్పుడు అనేది ఇంకా స్పష్టత ఇవ్వలేదు. మరోవైపు 'పెద్ది'తో కాలు కదిపేందుకు ఐటమ్ సాంగ్ హీరోయిన్ దొరకట్లేదు. మృణాల్, మానస అని పలువురు బ్యూటీస్ పేర్లు గతంలో వినిపించగా ఇప్పుడు ఊహించని భామ పేరు తెరపైకి వచ్చింది. మలయాళ భామ సంయుక్తని ప్రస్తుతం 'పెద్ది' ఐటమ్ కోసం పరిశీలిస్తున్నారట. ఈమె అయినా ఫిక్సవుతుందా లేదా అనేది పక్కనబెడితే సంయుక్త పేరు మాత్రం ఎవరూ ఊహించి ఉండరు. కెరీర్ ప్రారంభం నుంచి పెద్దగా గ్లామర్ చూపించని ఈమె.. గత చిత్రం 'అఖండ 2'లో జాజికాయ అంటూ సాగే పాటలో మాత్రం అందాలన్ని ఆరబోసింది. అటు డ్యాన్స్, ఇటు అందంతో ఆకట్టుకుంది. బహుశా ఆ సాంగ్ చూసి 'పెద్ది' కోసం అడిగారేమో అనిపిస్తుంది. సంయుక్త హీరోయిన్‌గా చేసిన 'స్వయంభు'.. పాన్ ఇండియా విడుదలకు సిద్ధమవుతోంది. మరోవైపు 'బ్లాక్ గోల్డ్' అనే లేడీ ఓరియెంటెడ్ తెలుగు మూవీ చేస్తోంది. విజయ్ సేతుపతితో చేసిన 'స్లమ్ డాగ్' కూడా రిలీజ్ కావాల్సి ఉంది. హిందీ, తమిళ, మలయాళంలో తలో చిత్రం చేస్తోంది.భీమ్లా నాయక్, బింబిసార, సర్, విరూపాక్ష, నారీ నారీ నడుమ మురారీ తదితర చిత్రాలతో సక్సెస్‌లు అందుకున్న సంయుక్త.. 'పెద్ది'లో ఐటమ్ సాంగ్ చేస్తే మాత్రం కచ్చితంగా ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ అవుతుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.